జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి బుధవారం 5 మార్చి 2025 సంపుటి : 15 సంచిక : 184 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## వీసీల రాజీనామాలపై

# దుమారం

మండలిలో లోకేష్ - బొత్స

బెదిరించి రాజీనామాలు చేయించారన్న బొత్స

వీసీల రాజీనామా లేఖల్లో

'బెదిరించినట్లు' అనే పదం లేదన్న లోకేశ్





ప్రజాజ్యోతి అమరావతి

రాష్ట్రంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల రాజీనామాలపై మంత్రి లోకేష్,.మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణల మధ్య మంగళవారం శాసన మండలిలో వాడీవేడీ చర్చ జరిగింది. అనంతరం బొత్స సత్యనారాయణ అసెంబ్లీ బయట మీడియా పాయింట్‌లో వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీలతో కలిసి ఆయన మాట్లాడుతూ.. వీసీలతో బలవతంగా రాజీనామాలు చేయించారనే ఆరోపణలపై విచారణకు సిద్ధమంటూ సవాల్ చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధారాలు చూపగానే ఎందుకు వెనక్కివెళ్ళారో చెప్పాలని - మిగతా3లో



### విశ్వసనీయ భాగస్వామిగా భారత్

- 'మన దేశానికి ఈ పని చేయగల సత్తా ఉంది
- మీ అందరూ (పరిశ్రమ) సత్తా ఉన్నవారు, ఇది మనకు మహత్తర అవకాశం
- ప్రపంచం అంచనాలను కేవలం ఒక వీక్షకునిగా మన పరిశ్రమ చూడరాదని కోరుకుంటున్నా
- ప్రభుత్వం గడచిన పది సంవత్సరాలుగా పరిశ్రమతో కలసి పని చేస్తున్నది
- ప్రధాని నరేంద్ర మోడీ

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో

# టీడీపీ క్లీన్ స్వీప్



- అప్పుడు 3, ఇప్పుడు 2...
- 2023లో 3 గ్రాడ్యుయేట్ స్థానాలు కైవసం చేసుకున్న టీడీపీ
- తాజాగా మరో రెండు స్థానాల్లో గెలుపు
- మొత్తం 5 గ్రాడ్యుయేట్ స్థానాలు టీడీపీ ఖాతాలోకే!

ప్రజాజ్యోతి అమరావతి

గత కొన్నేళ్లలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా టీడీపీ జోరు మామూలుగా ఉండడంలేదు. 2023లో మూడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగితే... మూడు స్థానాలు టీడీపీనే కైవసం చేసుకుంది. ఇప్పుడు, తాజాగా రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగితే ఆ రెండింటినీ కూడా టీడీపీనే చేజిక్కించుకుంది. దాంతో రాష్ట్రంలోని ఐదు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను సైకిల్ క్లీన్ స్వీప్ చేసింది. తాజాగా జరిగిన - మిగతా3లో



### ట్రంప్ ప్రతీకార సుంకాల ప్రకంపనలు

- ట్రంప్ సుంకాల దెబ్బకు కుదేలయిన అమెరికా మార్కెట్లు
- ఇప్పటికే చైనా ఉత్పత్తులపై 10 శాతం ప్రతీకార సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా 20 శాతానికి పెంచడం తెలిసిందే.
- ఫెంటనిల్ డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవడంలో బీజింగ్ విఫలమవడం వల్లే ఈ నిర్ణయం

# వైసీపీ హానీకరం

పేదవాడి బువ్వ లాక్కున్నందుకు 11 స్థానాలే వచ్చాయి: పయ్యావుల కేశవ్

- సభలో పయ్యావుల సీరియస్ కామెంట్స్
- వైసీపీ ఎమ్మెల్యేలపై పయ్యావుల కేశవ్ విమర్శలు
- అసెంబ్లీకి రాకుండా బయట ఉండి విమర్శలు గుప్పిస్తున్నారని మండిపాటు
- గత లోపాలను ఎత్తి చూపుతారనే ముఖం చాటేస్తున్నారని విమర్శ



ప్రజాజ్యోతి అమరావతి

వైసీపీ ఎమ్మెల్యేలపై ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శలు గుప్పించారు. అసెంబ్లీకి రాకుండా బయట ఉండి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారని విమర్శించారు. ఉన్నవి లేనివి కల్పించి దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీకి వస్తే గత లోపాలను ఎత్తి చూపుతారనే ముఖం చాటేస్తున్నారని అన్నారు. చేసిన పాపాలు వెంటాడటం వల్లే అసెంబ్లీ రాలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల పాలనలో వైసీపీ ఆర్థిక విధ్వంసం సృష్టించిందని పయ్యావుల అన్నారు. ఆనాడు ప్రతిపక్షాల గొంతు నొక్కడం పైనే దృష్టి సారించారని విమర్శించారు. పేదవాడి బువ్వ లాక్కున్నందుకు 11 స్థానాలకే పరిమితమయ్యారని అన్నారు. బడ్జెట్ లో వెలిగొండ ప్రాజెక్ట్ కు నిధులు కేటాయించలేదని అంటున్నారని... ప్రాజెక్ట్ పూర్తయిందని, జాతికి అంకితం చేశామని వైసీపీ హయాంలో చెప్పుకున్నారని గుర్తు చేశారు. పూర్తయిన ప్రాజెక్ట్ కు కేటాయింపులు ఎలా చేస్తారని ఎద్దేవా చేశారు. వైసీపీపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సభలో సంచలన కామెంట్లు చేశారు. బడ్జెట్‌పై రిప్లై ప్రారంభించిన మంత్రి.. - మిగతా3లో



# పోసానిపై 20కు పైగా కేసులు

స్టేషన్స్ టూర్ లో కృష్ణమురళి

పోసానిపై మరో కేసు నమోదు!

ప్రజాజ్యోతి విజయవాడ

సినీ నటుడు పోసాని కృష్ణమురళిపై ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పోలీసులు కేసు నమోదయ్యాయి. నరసరావుపేట, బాపట్ల, అనంతపురం, శ్రీకుకుళం, విజయవాడ వంటి చోట్ల కేసులు నమోదయ్యాయి. దాదాపు 30కి పైగా ఫిర్యాదులు నమోదయ్యాయి. అయితే ఇందులో పథ్నాలుగు కేసులు నమోదయినట్లు చెబుతున్నారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ పోసాని కృష్ణమురళిపై వరస కేసులు నమోదు కావడంతో ఆయన ఇప్పట్లో బయటకు వచ్చే అవకాశం లేదంటున్నారు. ఒకదాని తర్వాత మరొక కేసు పోసాని మెడకు చుట్టుకుంటుంది.గత వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పోసాని కృష్ణమురళి చేసిన కామెంట్స్ - మిగతా3లో



### పనిప్రదేశాల్లో పాలివ్వడాన్ని అవమానంగా చూడొద్దు

- మహిళల గౌరవానికి భంగం కలిగించే పద్ధతులను త్యజించాలని స్పష్టం
- పాలిచ్చే తల్లులకు తమ బిడ్డ సంరక్షణలో అది భాగమని, దాన్ని అందరూ గౌరవించాలి
- అది వారి హక్కు కూడా కాబట్టి బహిరంగ ప్రదేశాల్లో, పనిప్రదేశాల్లో తల్లి బిడ్డకు పాలివ్వడాన్ని తప్పుపట్టొద్దు

# మార్చి నెలలోనే డీఎస్సీ నోటిఫికేషన్

వైసీపీ హయాంలో ఒక్క టీచర్ పోస్టునూ భర్తీ చేయలేదని విమర్శ

టీడీపీ పాలనలోనే 70 శాతం ఉపాధ్యాయ నియామకాలు అన్న లోకేశ్

వర్గీకరణపై త్వరలోనే వన్ మ్యాన్ కమిషన్ నివేదిక రాబోతోందని వెల్లడి

శాసన మండలిలో సభ్యుల ప్రశ్నకు మంత్రి నారా లోకేశ్ సమాధానం

డీఎస్సీ నోటిఫికేషన్‌పై లోకేశ్ కీలక ప్రకటన



ప్రజాజ్యోతి అమరావతి

డీఎస్సీ నోటిఫికేషన్‌పై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. మంగళవారం ఉదయం ఐదవ రోజు ఏపీ శాసనమండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రశ్నోత్తరాల సమయంలో డీఎస్సీపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానం ఇచ్చారు. ఎట్టిపరిస్థితుల్లో మార్చి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు స్పష్టం చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలోనే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామని గుర్తు చేశారు. తిరిగి ఈ ప్రభుత్వంలో - మిగతా3లో

# విశ్వసనీయ భాగస్వామిగా భారత్




**న్యూఢిల్లీ :** నాణ్యమైన వస్తువులు ఉత్పత్తి చేయగల విశ్వసనీయ భాగస్వామిగా భారత్ వైపు ప్రపంచం చూస్తున్న తరుణంలో భారతీయ పరిశ్రమ రంగం ప్రపంచ అవకాశాల సద్వినియోగానికి 'భారీ చర్యలు' తీసుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం కోరారు. 'నియంత్రణ, పెట్టుబడి, వ్యాపార సంస్కరణలు, నిర్వహణలో సౌలభ్యం' అంశంపై బడ్జెట్ అనంతర వెబినార్‌లో మోడీ ప్రసంగిస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితుల వల్ల ఏర్పడిన సప్లై చైన్ అంతరాయాల నడుమ ప్రపంచానికిఇప్పుడు అధిక నాణ్యమైన వస్తువులు ఉత్పత్తి చేయగల, ఆధారపడదగిన సప్లై చైన్ ఉన్న విశ్వసనీయ భాగస్వామి అవసరం ఉన్నదని చెప్పారు. 'మన దేశానికి ఈ పని చేయగల సత్తా ఉంది, మీ అందరూ (పరిశ్రమ) సత్తా ఉన్నవారు, ఇది మనకు మహత్తర అవకాశం. ప్రపంచం అంచనాలను కేవలం ఒక వీక్షకునిగా మన పరిశ్రమ చూడరాదని కోరుకుంటున్నా. మనం వీక్షకులుగా ఉండిపోరాదు, దీనిలో మీకు పాత్ర ఉందని మీరు గ్రహించవలసి ఉంటుంది, మీ కోసం అవకాశాలను మీరు కోరుకోవలసి ఉంటుంది' అని ప్రధాని మోడీ పారిశ్రామిక అధిపతులతో చెప్పారు. ప్రభుత్వం గడచిన పది సంవత్సరాలుగా పరిశ్రమతో కలసి పని చేస్తున్నదని, సంస్కరణలు చేపట్టడానికి, ఆర్థిక క్రమశిక్షణకు, పారదర్శకతకు.సమ్మిళిత వృద్ధికి తన నిబద్ధతను ప్రదర్శించిందని ప్రధాని తెలియజేశారు. 'ఇప్పుడు భారత్ ప్రపంచానికి వృద్ధి మార్గదర్శక దేశం. సంక్లిష్ట సమయాల్లో ధీరచిత్తంతో ఉండగలనని భారత్ నిరూపించింది. ప్రస్తుతం ప్రతి దేశంభారత్‌తో తమ ఆర్థిక భాగస్వామ్యాన్ని పటిష్ఠం చేయాలని వాంఛిస్తోంది. మన ఉత్పత్తి రంగం ఈ భాగస్వామ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి' అని మోడీ ఉద్ఘాటించారు. ప్రభుత్వ నిలకడ, సంస్కరణలకు హామీ కారణంగా పరిశ్రమ నూతన ఆత్మ విశ్వాసం పొందిందని ఆయన చెప్పారు.'రానున్న సంవత్సరాల్లో ఇది కొనసాగుతుందని ఉత్పత్తి, ఎగుమతుల రంగాల్లో సంబంధిత సంస్థలకు హామీ ఇవ్వాలని అనుకుంటున్నా. మీరు దృఢవిశ్వాసంతో ముందుకు సాగి, భారీ అడుగులు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నా. దేశ ఉత్పత్తి, ఎగుమతుల రంగాలకు కొత్త మార్గాలు తెరచుకున్నాయి' అని మోడీ చెప్పారు. 'రాష్ట్రాలు తమలో తాము పోటీ పడాలిడ ప్రగతిశీలక విధానాలతో రాష్ట్రాలు ముందుకు వస్తే కంపెనీలు వాటిని పెట్టుబడికి ఆకర్షణీయ గమ్యస్థానాలుగా భావిస్తాయి' అని మోడీ సూచించారు.

# పనిప్రదేశాల్లో పాలివ్వడాన్ని అవమానంగా చూడొద్దు



పనిప్రదేశాల్లో తల్లి తన బిడ్డకు పాలివ్వడం తప్పేమి కాదని సుప్రీంకోర్టు పేర్కొంది. మహిళల గౌరవానికి భంగం కలిగించే పద్ధతులను త్యజించాలని స్పష్టం చేసింది. పాలిచ్చే తల్లులకు తమ బిడ్డ సంరక్షణలో అది భాగమని, దాన్ని అందరూ గౌరవించాలని పేర్కొంది. అది వారి హక్కు కూడా కాబట్టి బహిరంగ ప్రదేశాల్లో, పనిప్రదేశాల్లో తల్లి బిడ్డకు పాలివ్వడాన్ని తప్పుపట్టొద్దని ధర్మాసనం వెల్లడించింది. ఈ మేరకు ప్రభుత్వ స్థలాలు, భవనాల్లో చైల్డ్ కేర్ గదుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సలహాలపై చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలను/కేంద్రపాలిత ప్రాంతాలను కోరుతూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్‌లు బి.వి. నాగరత్న, పి.బి. వరలేలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పుని వెలువరించింది. అంతేగాదు ఇలా బహిరంగ ప్రదేశాల్లోనూ, పనిప్రదేశాల్లోనూ తల్లిపాలివ్వడాన్ని అవమానకరంగా చూస్తే..మహిళలు అనవసరమైన ఒత్తిడి లేదా బెదిరింపులకు గురవ్వుతారంటూ యూఎన్ నివేదికను వెల్లడించింది. అలాగే తల్లిపాలిచ్చే హక్కుని గురించి కూడా నొక్కి చెప్పింది. ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 అంతర్జాతీయ చట్టంలో పొందుపరిచిన పిల్లల ప్రయోజనాలు, అనే ప్రాథమిక సూత్రం, 2015 జువైనల్ జస్టిస్(పిల్లల సంరక్షణ )చట్టంల నుంచి ఈ హక్కు ఉద్భవించిందని ధర్మాసనం తెలిపింది. అంటే అందుకు తగిన సౌకర్యాలు, వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత రాష్ట్రలపై ఉందని దీని అర్థం అని కూడా స్పష్టం చేసింది. ఈ విషయంలో ఫిబ్రవరి 27, 2024న కేంద్ర మహిళా-శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి, కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖతో కలిసి ప్రభుత్వ భవనాల్లో ఫీడింగ్ గదులు, క్రెచ్లు వంటి వాటి కోసం స్థలాలు కేటాయించాలని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలను కోరుతూ ఆదేశించిన సలహాను ధర్మాసనం పరిగణలోకి తీసుకుని ఇలా తీర్పుని వెల్లడించింది. అంతేగాదు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15(3) కింద ఉన్న ప్రాథమిక హక్కులకు అనుగుణంగా కేంద్రం సలహా ఉందని కూడా పేర్కొంది ధర్మాసనం. ఇది తల్లులు గోప్యత, శివువుల ప్రయోజనార్థం సూచించన సలహాగా పేర్కొంది. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వాలు/కేంద్రపాలిత ప్రాంతాలు చర్య తీసుకుంటే తల్లి బిడ్డల గోప్యతకు భంగం వాటిల్లకుండా చేయడం సులభతరమవుతుందని తెలిపింది. అందువల్ల, రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు ఈ ఆర్డర్ కాపీతో పాటు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు/కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శి/నిర్వాహకుడికి రిమైండర్ కమ్యూనికేషన్ రూపంలో పైన పేర్కొన్న సలహాను చేర్చాలని సూచించింది. తద్వారా రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు కేంద్రం జారీ చేసిన ఈ సలహాలను పాటిస్తాయిని పేర్కొంది ధర్మాసనం. దీంతోపాటు ప్రస్తుత ప్రజా ప్రదేశాలలో సాధ్యమైనంతవరకు, రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు పైన పేర్కొన్న ఆదేశాలు అమలులోకి వచ్చేలా చూసుకోవాలని కూడా పేర్కొంది. అలాగే అన్ని ప్రభుత్వ రంగ సంస్థలకు ఈ సలహాలు తెలియజేసేలా ఆదేశాలు జారీచేయాలని ప్రభుత్వాన్ని కోరింది ధర్మాసనం.

# కశ్మీర్ లా మారిపోయిన రాజస్థాన్



**జైపూర్ :** రాజస్థాన్ ఈ పేరు వినిపిస్తే చాలు ఎడారి గుర్తుకువస్తుంది.. మండే ఎండలు, ఇసుక దిబ్బల ప్రాంతం కళ్ళ ముందు కనిపిస్తుంది. ఇక మామూలుగా ఫిబ్రవరి నుంచే అక్కడ ఉష్ణోగ్రతలు మండిపోతుంటాయి.. జనాలకు చుక్కలు చూపిస్తుంటాయి.విస్తరించిన ఎడారికి, కనుచూపుమేర కనిపించే ఇసుకదిబ్బలకు నెలవైన రాజస్థాన్ రాష్ట్రంలో ఫిబ్రవరి నెల నుంచే ఎండలు మండిపోతుంటాయి. ఈ ఎండల వల్ల అక్కడ అనధికారిక కర్ఫ్యూ వాతావరణం నెలకొంటుంది. అయితే ఇప్పుడు రాజస్థాన్ రాష్ట్రం కాశ్మీర్ ప్రాంతాన్ని తలపిస్తోంది. రాజస్థాన్ రాష్ట్రంలోని చురు ప్రాంతం మంచుతో నిండిపోయింది. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల వల్ల రాజస్థాన్ లో శుక్రవారం వడగళ్ల వర్షం కురిసింది. దీంతో ఆ ప్రాంతం మొత్తం మంచు గడ్డలతో నిండిపోయింది. ఫలితంగా అది కాశ్మీర్ ప్రాంతాన్ని తలపిస్తోంది. వడగళ్ల వర్షం కురవడం వల్ల పంటలు మొత్తం దెబ్బతిన్నాయి. ప్రస్తుతం అక్కడ రాగి, సజ్జ, బంగాళదుంప పంటలు కోతకు వచ్చాయి.. ఈ సమయంలో వడగళ్ల వర్షం కురవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.. సాధారణంగా ఫిబ్రవరి రెండవ వారం నుంచి రాజస్థాన్ రాష్ట్రంలో ఎండలు విపరీతంగా ఉంటాయి. ఈ ఎండల వల్ల అక్కడ జనజీవనం స్తంభించిపోతుంది..రాజస్థాన్ రాష్ట్రం అంటే నిప్పులు కురిపించే ఎండలు గుర్తుకు వస్తాయి. విస్తరించిన థార్ ఎడారి మదిలో మెదులుతుంది. ఇసుక దిబ్బలు, ఒంటెలతో ఆ ప్రాంతం ఒక రకమైన వాతావరణంలో కనిపిస్తుంది. సాధారణంగా ఫిబ్రవరి నెల నుంచే రాజస్థాన్ రైతులు గొర్రెలు, మేకలు, ఆవులను మేత కోసం ఇతర ప్రాంతాలకు తీసుకెళుతుంటారు. జూన్ వరకు కూడా వారు అక్కడే ఉంటారు. ఫిబ్రవరి నుంచి రాజస్థాన్ లో ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగానే నమోదవుతుంటాయి. ఇక మార్చిలో అయితే ఎండలు మండిపోతుంటాయి. ఏప్రిల్, మే నెలల గురించి అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉండదు. అయితే ఫిబ్రవరి నెలలో ఎండలు కొట్టాల్సిన రాజస్థాన్ రాష్ట్రంలో.. వడగళ్ల వర్షం కురిసింది. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల వల్ల మంచు గడ్డలు పడ్డాయి . దీంతో ఆ ప్రాంతం మొత్తం కాశ్మీర్ రాష్ట్రాన్ని తలపిస్తోంది. రాజస్థాన్ రాష్ట్రం లోని కొంత ప్రాంతం హిమాలయాలకు దగ్గరగా ఉంటుంది. చలికాలంలో ఇక్కడ ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతుంటాయి. మంచు కూడా విపరీతంగా కురుస్తూ ఉంటుంది. అయితే అలాంటి వాతావరణం ఫిబ్రవరిలో చోటు చేసుకోవడం అక్కడి ప్రజలకు కూడా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. చేతికి వచ్చిన పంటలు దెబ్బ తినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇక రాజస్థాన్ రాష్ట్రంలో కురిసిన మంచి వర్షానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. "మండే ఎండలతో ఉక్కిరిబిక్కిరయ్యే మాకు మంచు వర్షం కాస్త సాంత్వన కలిగించింది. దీనివల్ల మాకు ఎండ నుంచి ఉపశమనం దక్కిందని" సోషల్ మీడియాలో రాజస్థాన్ వాసులు పేర్కొంటున్నారు.రాజస్థాన్ రాష్ట్రంలో నిత్యం భారీగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతుంటాయి. ప్రస్తుతం మొన్నటి వరకు అక్కడ ఎండలు దంచి కొట్టాయి. అలాంటి చోట మంచు వర్షం కురిసింది. ఇప్పుడు ఆ ప్రాంతం మొత్తం కాశ్మీర్ రాష్ట్రాన్ని తలపిస్తోంది.

## విద్వేష ప్రసంగాల కట్టడికి కఠిన చట్టం..

## కర్ణాటక సర్కారు కసరత్తు



విద్వేష ప్రసంగాలు, విద్వేషపూరిత నేరాల కట్టడి కోసం కర్ణాటక ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేస్తోంది. అందుకోసం కఠినమైన చట్టాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. త్వరలో దీనికి సంబంధించి ముసాయిదా బిల్లును రూపొందించనున్నట్లు తెలిపింది. విద్వేష ప్రసంగాలు చేసేవాళ్లకు, విద్వేష కార్యకలాపాలకు పాల్పడేవాళ్లకు కఠిన శిక్షలు, తీవ్రమైన జరిమానాలు విధించేలా ఈ చట్టాన్ని రూపొందించబోతున్నారు. బహిరంగ సభల్లో విద్వేష ప్రసంగాలను ఈ కొత్త చట్టం నిరోధించనుంది. ఒక వ్యక్తినిగానీ, ఒక సంఘాన్ని గానీ, కులం పేరుతో, మతం పేరుతో, లింగం పేరుతో ద్వేషించకుండా ఈ బిల్లు అడ్డుకుంటుంది. సోషల్ మీడియాలో ప్రసారమయ్యే విద్వేషపూరిత కంటెంట్‌ను కొత్త చట్టం నిరోధిస్తుంది. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారికి కనిష్ఠంగా మూడేళ్లు, గరిష్ఠంగా ఐదేళ్ల జైలుశిక్ష పడనుంది. మళ్లీ మళ్లీ చట్టాన్ని ఉల్లంఘించేవారికి అంతకంటే కఠిన శిక్షలు వేసేందుకు చట్టం అవకాశం కల్పిస్తుంది. దీనికి సంబంధించి త్వరలో ముసాయిదా బిల్లును రూపొందించి న్యాయ సలహా కోరాలని కర్ణాటక సర్కారు భావిస్తోంది. మార్చిలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలకు ముందే ఈ ప్రక్రియను పూర్తిచేసి బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని యోచిస్తోంది.

## ట్రంప్ ప్రతీకార సుంకాల ప్రకంపనలు



**వాషింగ్టన్ :** ట్రంప్ ప్రతీకార సుంకాల ప్రకంపనలు తీవ్రంగా ఉంటున్నాయి. కెనడా, మెక్సికో దేశాల ఉత్పత్తులపై 25 శాతం వరకు విధించిన సుంకాలు మంగళవారం నుంచి అమలు లోకి రాగా, ఆ దేశాలు కూడా అమెరికా ఉత్పత్తులపై 25 శాతం వరకు సుంకాలు విధించాయి. అవి మార్చి 10 నుంచి అమలు లోకి రానున్నాయి. ఇప్పటికే చైనా ఉత్పత్తులపై 10 శాతం ప్రతీకార సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా 20 శాతానికి పెంచడం తెలిసిందే. ఫెంటనిల్ డ్రగ్స్ అక్రమ రవానాను అడ్డుకోవడంలో బీజింగ్ విఫలమవడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నామని ట్రంప్ ప్రకటించారు.చైనాపై సుంకాలు గత నెల నుంచే అమలు కాగా, తాజాగా వాటిని 20 శాతానికి పెంచడం గమనార్హం. దీనికి తగ్గట్టు చైనా కూడా అమెరికాకు గట్టి బదులిచ్చింది. అమెరికా నుంచి దిగుమతి అవుతోన్న వస్తువులపై 10 నుంచి 15 శాతం ప్రతీకార సుంకాలు విధించింది. సోయాబీన్, పోర్క్, ఇతర ఉత్పత్తులపై 10 శాతం , చికెన్, మొక్కజొన్న, పత్తి వంటి ఉత్పత్తులపై 15 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించింది. మార్చి 10 నుంచి అవి అమలు లోకి వస్తాయని చైనా ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటించింది. మరోవైపు కెనడా, మెక్సికో దిగుమతులపై 25 శాతం సుంకాల విషయంలో ఎలాంటి మార్పు లేదని ట్రంప్ వెల్లడించారు.మార్చి 4 (అమెరికా కాలమానం ప్రకారం ) నుంచి అవి యథావిధిగా అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు. దీనికి ప్రతిగా ట్రూడో కూడా అమెరికాపై సుంకాలు విధించారు.అమెరికా నుంచి దిగుమతి చేసుకునే ఆల్కహాల్, పండ్లు, సహా 107 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై తాము కూడా 25 శాతం సుంకం విధిస్తున్నట్టు వెల్లడించారు. ఇవి కూడా మంగళవారం నుంచే అమల్లోకి వస్తున్నట్టు తెలిపారు. ట్రంప్ సుంకాల దెబ్బకు అమెరికా మార్కెట్లు కుదేలయ్యాయి. ఆసియా పసిఫిక్,ఆస్ట్రేలియా మార్కెట్ల పైనా ఈ ప్రభావం పడింది.

## హత్య కేసులో ఆరోపణలు

## మహా మంత్రి రాజీనామా

**ముంబయి :** మహారాష్ట్రలోని బీడ్ జిల్లా మసాజోగ్ గ్రామ సర్పంచ్ సంతోష్ దేశ్‌ముఖ్ హత్య ఆ రాష్ట్రంలో రాజకీయ దుమారం రేపుతోంది. ఆ ఘటనకు బాధ్యత వహిస్తూ ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ధనంజయ్ ముండే మంగళవారం తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. ధనంజయ సన్నిహిత సహచరుడు వాల్మిక్ కరాడ్‌ను సర్పంచ్ హత్య కేసులో సూత్రధారిగా పేర్కొన్న కొన్ని రోజుల తరువాత ఈ పరిణామం చోటు చేసుకున్నది. రాజీనామా చేయాలని ఆయనను ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఆదేశించినట్లు తెలుస్తోంది. ఆ అంశంపై ఫడ్నవీస్ మీడియాతో మాట్లాడుతూ, ధనంజయ్ రాజీనామాను తాను ఆమోదించి గవర్నర్‌కు పంపానని తెలియజేశారు. ఎన్‌సిపి అజిత్ పవార్ వర్గంలో ధనంజయ్ కీలక నేతగా ఉన్నారు.ఆయన సొంత జిల్లా బీడ్. సంతోష్‌ను కిడ్నాప్ చేసి, ఆ తరువాత చిత్రహింసలకు గురి చేసి చంపేశారు.ఆ హత్య కేసులో ధనంజయ్ సన్నిహితుడు వాల్మిక్ కరాడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. దీనికి బాధ్యత వహిస్తూ ధనంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ధనంజయ్‌కు వ్యతిరేకంగా ఉన్న ఆధారాలను అజిత్ పవార్‌కు తాను అందజేశానని సామాజిక కార్యకర్త అంజలి దమానియా చెప్పడంతో మంత్రి రాజీనామా చేయాలనే డిమాండ్లు ఊపు అందుకున్నాయి. ఎన్‌సిపి (శరద్ పవార్) కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుప్రియా సూలే కూడా ధనంజయ రాజీనామా చేయాలని కోరారు. ఈ నేసథ్యంలో ధనంజయ్ ఇటీవల మాట్లాడుతూ, మంత్రి పదవికి రాజీనామా చేయాలని ముఖ్యమంత్రి ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ చెబితే వెంటనే రాజీనామా చేస్తానని ప్రకటించారు. ఈ క్రమంలో చివరకు ధనంజయ రాజీనామా చేశారు.

## పిల్లల్ని కనండి.... మహాప్రభో...




**చెన్నై :** చైనాలో జనాభా సంక్షోభం ఏర్పడింది. జనాభాను పెంచడానికి ఆ దేశం రకరకాల ప్రయత్నాలు చేస్తోంది. ఉద్యోగులకు సరికొత్త అవకాశాలు కల్పిస్తోంది. ఇక జపాన్ కూడా అదే పని చేస్తోంది. దక్షిణ కొరియాలోను జనాభా సంక్షోభం తీవ్రంగా ఉంది.. ఇక మన దేశంలో అలాంటి పరిస్థితులు లేకపోయినప్పటికీ.. భవిష్యత్తులో ఇలాంటి దుస్థితి ఉండదన్న గ్యారెంటీ లేదు మన దేశానికి వస్తే దక్షిణ భారతదేశంలో జనాభా సంక్షోభం ఉంది. అందువల్లే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పిల్లల్ని కనాలని ప్రజలకు పిలుపునిస్తున్నారు. వీలైనంతమంది ఎక్కువ పిల్లల్ని కంటే బాగుంటుందని.. వినియోగదారుల మార్కెట్ పెరిగి రాష్ట్రాలు బాగుపడతాయని చెబుతున్నారు. జనాభా ఎక్కువగా ఉండటం వల్లే ఉత్తర భారత దేశంలో పార్లమెంటు స్థానాలు ఎక్కువగా ఉన్నాయని.. ఆ రాష్ట్రాలకు చెందిన నాయకులే దేశాన్ని పరిపాలిస్తున్నారని వారు చెబుతున్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో చంద్రబాబు ఉన్న నేపథ్యంలో పార్లమెంటు స్థానాల గురించి మాట్లాడకపోయినప్పటికీ.. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాత్రం నేరుగా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నారు. త్వరలో తమిళనాడు రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో స్టాలిన్ పార్లమెంటు స్థానాలు, హిందీ వ్యతిరేక అంశాలను తెరపైకి తెచ్చారు. ప్రస్తుతం తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం అధికారంలో ఉంది. ముఖ్యమంత్రిగా స్టాలిన్ ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విధానానికి వ్యతిరేకంగా డీఎంకే కార్యకర్తలు అక్కడ ఉద్యమం చేస్తున్నారు. తమిళనాడు రాష్ట్రంపై హిందీని బలవంతంగా రుద్దకూడదని డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలపై హిందీతో రాసిన అక్షరాలను నలుపు రంగుతో తుడిచివేస్తున్నారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మరోసారి అధికారం దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా తమ ప్రభుత్వం చేసిన తప్పులను డైవర్ట్ చేయడానికి తెలివిగా జాతీయ అంశాలను ఎంచుకుంటున్నారు.. రాజకీయ ప్రాబల్యం తగ్గిపోతున్న నేపథ్యంలో.. వీలైనంత ఎక్కువ మంది పిల్లల్ని కనాలని.. అప్పుడే దక్షిణ భారత దేశంలో తమిళనాడు కీలకంగా ఉంటుందని స్టాలిన్ వ్యాఖ్యానించారు. తమిళనాడులో జరిగిన ఓ సభలో స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు."గతంలో కుటుంబ నియంత్రణను విజయవంతంగా అమలు చేశాం. ఇప్పుడు పిల్లల్ని కనాలని పిలుపునిస్తున్నాం. అందువల్లే ప్రజలు నా మాట వినడానికి కోరుతున్నామని" స్టాలిన్ పేర్కొన్నారు.. స్టాలిన్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బిజెపి, ఇతర పార్టీలు భిన్నంగా స్పందిస్తున్నాయి. "డీఎంకే ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక కుంభకోణాలు జరిగాయి. ఇప్పుడు ఎన్నికల్లో ఆ విషయం బయటపడుతుందని స్టాలిన్ భయపడుతున్నారు. అందువల్లే డైవర్ట్ పాలిటిక్స్ కు తెర తీశారు. ఇప్పటికే డిఎంకె నేతలపై ఈడీ కేసులు నమోదు చేసింది. అక్రమాలకు పాల్పడ్డారని అభియోగాలు నమోదు చేసింది. అవినీతి మరకలను తుడిచి వేసుకునే ధైర్యం లేక స్టాలిన్ ఇలాంటి పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజలకు వాస్తవాలు మొత్తం తెలుసని" బిజెపి నాయకులు ఆరోపిస్తున్నారు.

# వైసీపీ హానీకరం..

-మొదటిపేజీ తరువాయి

వైసీపీపై సీరియస్ వ్యాఖ్యలు చేశారు. అలాగే రాష్ట్ర పరిస్థితిపై ప్రజెంటేషన్ ఇచ్చారు. అంతే కాకుండా నాటి, నేటి ప్రభుత్వాల మధ్య తేడాలను చెప్పారు. బాలయ్య డైలాగ్స్ చెబుతూ ఇరు ప్రభుత్వాల మధ్య వ్యత్యాసాలను సభ ముందు ఉంచారు మంత్రి పయ్యావులు. వైసీపీ సమాజానికి హానికరం అంటూ కామెంట్స్ చేశారు. సిగరెట్ పెట్టెల మీద స్టాట్యూరీ వార్నింగ్ ఇచ్చినట్టుగా.. వైసీపీ సమాజానికి హానీకరం అంటూ పదే పదే చెప్పాల్సిన బాధ్యత తమసపై ఉందన్నారు. సభకు రాకుండా డ్రాప్ అవుట్ ఎమ్మెల్యేలు బయట కూర్చొని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

గత ప్రభుత్వం గురించి పదే పదే ప్రస్తావించడం దేనికని ప్రశ్నిస్తున్నారన్నారు. వైసీపీ హానికరం అనే విషయాన్ని ఇప్పటికే ప్రజలు గుర్తించారని.. అందుకే ఆ పార్టీని 11 స్థానాలకు పరిమితం చేశారని తెలిపారు. బక్కోడి బువ్వను లాక్కొని బలిసిపోదామంటే కుదరదని.. గత ప్రభుత్వం బక్కోడి బువ్వను లాక్కొనే ప్రయత్నం చేసింది కాబట్టే.. ప్రజలు కూటమికి అనుకూలంగా అద్భుతమైన తీర్పు ఇచ్చారని చెప్పుకొచ్చారు. "లిక్కర్ , సిగరెట్ పై వేసే స్టాట్యటరీ వార్నింగ్‌లాగా వైసీపీ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఈ విషయాన్ని శాసన సభ్యులు జనం లోకి తీసుకువెళ్ళాలి. మీరు అనుమతిస్తే నా సమయం తగ్గించుకొని వైసీపీ వారు ఏం మాట్లాడుతారో మాట్లాడమనండి. జీత భత్యాలు, అప్పులు, వడ్డీలకు వచ్చే ఆదాయం సరిపోతుంది అది కూడా 1శాతం లోటు ఉంది ... దీనిలో కమిటెడ్ ఎక్సపెండీచర్ చూపలేదు. అప్పు చేయడం తప్పుకాదు... చేసిన అప్పు క్యాపిటల్ ఇన్వెష్టమెంట్‌లో చేయాలి... ప్రోడక్టవిటీ పెంచాలి. చంద్రబాబు ఉన్నప్పుడు వ్యవసాయ రంగం 16 శాతం.... సేవల రంగం 12 శాతం ఉండగా.. . జగన్ వచ్చాక వ్యవసాయం, సేవల రంగం 3 శాతం పడిపోయింది. ఈ మూడు శాతం ఉంటే 76 వేల కోట్లు అదనంగా వచ్చేది. అధికారులను అందరికి ఇదే డైరెక్షన్‌లో ముందుకు వెళ్లే లా చూడాలిని కోరుతున్నా. అప్పుపుట్టే సామర్థ్యం పెరిగితే ప్రాజెక్టులపై పెట్టుబడి పెట్టే శక్తి పెరుగుతుంది. 2014-19 మధ్య ఇరిగేషన్‌లో 40వేల కోట్లు ఖర్చు పెట్టారు. విడిపోతే పడిపోతాం అని అనుకున్నాం అయితే చంద్రబాబు



నిలబెట్టాడు పరుగుపెట్టించారు. గత అయిదేళ్లలో వైసీపీ ఏం చేసింది. రాయలసీమ, ఉత్తరాంధ్ర నుంచి నీటి కోసం విజ్ఞప్తులు వచ్చేవి. అయితే ఇప్పుడు కృష్ణ, గుంటూరు, ఉభయగోదావరి జిల్లల నుంచి వస్తున్నాయి" అని మంత్రి తెలిపారు.

**ఆర్థిక పరిస్థితిపై ప్రజెంటేషన్..**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సభలో ప్రజెంటేషన్ ఇచ్చారు పయ్యావుల. వచ్చే ఆదాయమెంత.. పెడుతున్న ఖర్చులు ఎంత అంటూ ప్రజెంటేషన్ ద్వారా వివరణ ఇచ్చారు. రాష్ట్రానికి రూ.154065 కోట్ల రూపాయల ఆదాయం ఉంటే.. ఖర్చు రూ.154971 కోట్ల రూపాయలుగా ఉందన్నారు. రాష్ట్రాన్ని ఇంతటి ఆర్థిక దుస్థితిలోకి నెట్టేసి వెళ్లిపోయింది గత ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. వచ్చే ఆదాయం అంతా.. బొటాబోటిగా ఖర్చులకు సరిపోతుందన్నారు. బయట ఉండి ఏదేదో కామెంట్లు చేసే బదులు.. సభకు వచ్చి చెప్పొచ్చుగా అని హితవుపలికారురు. "స్పీకర్ అనుతిస్తే.. నా టైమ్ తగ్గించుకుని వారికి మాట్లాడే సమయం ఇస్తాను. అయినా వారు సభకు రాలేరు.. కారణం వాళ్లు చేసిన ఆర్థిక విధ్వంసం" అంటూ పయ్యావుల వ్యాఖ్యలు చేశారు.

**సభలో బాలయ్య డైలాగ్స్**

అలాగే గత ప్రభుత్వం, ప్రస్తుతవ ప్రభుత్వం మధ్య తేడాలను వివరిస్తూ బాలయ్య కామెంట్లను సభలో ప్రస్తావించారు మంత్రి. బోత్ ఆర్ నాట్ సేమ్ అంటూ సభలో నాటి, నేటి ప్రభుత్వాల మధ్య తేడాను వివరించారు. వైసీపీ సంపద సృష్టి వేరని.. కూటమి సంపద సృష్టి వేరన్నారు. వైసీపీ సంపద వారి కుటుంబాల కోసం అయితే.. కూటమి సంపద సృష్టి సమాజం కోసమని చెప్పుకొచ్చారు. బాలయ్య మాటల్లో చెప్పాలంటే.. బోత్ ఆర్ నాట్ సేమ్ అని అన్నారు. ఎక్సైజ్, గనులు, ఇసుక ఆదాయం దారి మళ్లలేదా అని ప్రశ్నించారు. దేశ, రాష్ట్ర రాజకీయాల్లో ఎన్ని కూటములు చూశామని.. కానీ చంద్రబాబు-పవన్ కళ్యాణ్ మధ్య ఉన్న సఖ్యత చూసి అసెంబ్లీ డ్రాప్ అవుట్ల కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని విమర్శించారు. ఇక ప్రధాని నరేంద్ర మోడీతో ఉన్న రిలేషన్స్ చూసి.. కుళ్లు కుంటున్నారని తెలిపారు. ఈ బంధానికి పునాది రాష్ట్రం.. రాష్ట్ర శ్రేయస్సు.. రాష్ట్ర భవిష్యత్తు.. ఇందులో రాజకీయ కారణం లేదని.. స్వార్థ ప్రయోజనాలు లేవని స్పష్టం చేశారు.

**ఇంత వడ్డీనా.. వీళ్లనేమనాలి..**

9 శాతానికి మించి ఉన్న అప్పులను గుర్తించామని.. దాదాపు 141 రుణాలు ఉన్నాయన్నారు. కొన్ని దాదాపు 13.4 శాతం వరకు వడ్డీకి తెచ్చారని తెలిపారు. 9 శాతం.. 10 శాతం.. 11 శాతం.. 12 శాతం.. ఇలా పెంచుకుంటూ పోతూ ఏకంగా 13.4 శాతానికి అప్పులు తీసుకొచ్చారంటే.. వీళ్లనేమనాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ అనే సంస్థ ద్వారా గత ప్రభుత్వం అప్పు తీసుకుందని.. ఈ రోజుకు ఆ సంస్థకు 154 కోట్ల రూపాయల మేర అప్పు ఉందన్నారు. ఈ అప్పును 13.4 శాతం మేర వడ్డీకి తెచ్చారని తెలిపారు. అంటే సంవత్సరానికి ఈ అప్పుపై వడ్డీనే 20.60 కోట్ల రూపాయల మేర చెల్లింపులు జరపాల్సి వస్తుందని.. ఇప్పుడు తాము బ్యాంకర్లతో సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించారు. బ్యాంకర్లు అంగీకరిస్తే.. ఆ వడ్డీ రేటు 9 శాతానికి తగ్గుతుందన్నారు. అప్పుడు ప్రభుత్వం చెల్లించాల్సిన వడ్డీ 13.83 కోట్లు రూపాయలుగా ఉంటుందని వివరించారు. అంటే ఈ ఒక్క రుణం మీదే 6.76 కోట్ల రూపాయల మేర భారం తగ్గుతుందన్నారు. ఇలా 1 లక్ష కోట్ల రూపాయల అప్పు మీద వడ్డీ రేట్లు తగ్గితే.. రాష్ట్ర ఖజానాపై భారం ఎంత వరకు తగ్గుతుందో ఆలోచించాలన్నారు. బ్యాంకర్లతో నెగోషియేషన్స్ మొదలయ్యాయని.. ఈ నెలాఖరుతో వడ్డీ రేట్లు తగ్గించగలమని ఆశాభావంతో ఉన్నామని చెప్పారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ క్లీన్ స్వీప్

-మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి తన సత్తా చాటింది. కూటమి మద్దతు ఇచ్చిన అన్ని స్థానాల్లో ఆ యా అభ్యర్థులు విజయాన్ని అందుకున్నారు. అంతేకాదు.. కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థులు 65 శాతానికి పైగా ఓట్లు నమోదయ్యాయి. సాధారణ ఎన్నికల్లో కూటమికి ఓటరు పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. వాటి అనంతరం రాష్ట్రంలో జరిగిన తొలి ఎన్నికలు.. వీటిలో సైతం కూటమి ఘన విజయం సాధించింది. కూటమి అధికారం చేపట్టి.. జస్ట్ ఎనిమిది నెలల తర్వాత వచ్చన ఈ ఎన్నికల్లో ప్రజలు ఏక పక్ష తీర్పు ఇవ్వడం ద్వారా చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినట్లు అయింది.

టీడీపీ అభ్యర్థులు పోటీ చేసిన రెండు స్థానాల్లో వారు తిరుగులేని మెజార్టీతో గెలుపొంది రికార్డు సృష్టించారు. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో 67 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో జరిగిన ఈ ఎన్నికల్లో 8 నెలల పాలనను దీవించేలా తీర్పు వచ్చిందనే ఓ చర్చ సైతం సాగుతోంది. 2024లో జరిగిన ఎన్నికల్లో 57 శాతం ఓట్ షేర్ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే.. నేడు అంతకు మించి అంటే.. 65 శాతంపైగా ఓట్ షేర్‌తో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం లభించింది.

ఉమ్మడి కృష్ణా - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు1,45,057 ఓట్లు పోలవడం ద్వారా మొత్తం ఓట్లలో 67.51 శాతానికి పైగా సాధించారు. ఇంకా చెప్పాలంటే.. 82,320 ఓట్ల భారీ మెజారిటీతో ఆయన ఘన విజయం సాధించారు. ఇక ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి కూటమి తరపున బరిలో నిలిచిన పేరాబత్తుల రాజశేఖర్ 1,24,702 ఓట్లు పొందారు. అంటే మొత్తం ఓట్లలో 62.59% పైగా ఆయన సాధించారు. ఇంకా



చెప్పాలంటే..77,4610 ఓట్లపైగా పోలై.. భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు.

2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఉభయ గోదావరి జిల్లాల్లో 59.28 శాతం ఓట్ షేర్ కాగా.. నేడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరింత పెరిగి 62.59 శాతం ఓట్ షేర్‌కు చేరింది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కృష్ణా - గుంటూరు జిల్లాల్లో 58.19 శాతం ఓట్ షేర్ రాగా.. తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అది భారీగా పెరిగి 67.51 శాతం ఓట్ షేర్‌కు చేరింది. గత ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల్లో సాధారణ ఎన్నికల్లో 58 శాతం ఓట్ షేర్ రాగా...నేడు 65 శాతం ఓట్ షేర్‌ను కూటమి సాధించింది. తాజా గెలుపుతో మొత్తం 5 పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో 5 గురూ కూటమి అభ్యర్థులే ఉన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 3 పట్టభద్రుల స్థానాలు గెలిచిన కూటమి...నేడు మరో రెండు స్థానాలను గెలుచుకొని.. 5 స్థానాలకు ఏగబాకింది. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీల్లో వైసీపీ మద్దతు ఇచ్చిన వారికి మూడవ స్థానం దక్కింది. అంతేకాదు.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పోటీ చేసే ధైర్యం వైసీపీ చేయలేక పోయింది. వైసీపీ మద్దతు కారణంగా పీడీఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావు మరింత నష్ట పోయారు. వైసీపీ మద్దతు ప్రకటించిన తరువాత మరింత కసిగా తరలి వచ్చి వైసీపీకి వ్యతిరేకంగా.. కూటమికి మద్దతుగా పట్టభద్రులు ఓటు వేశారు. 8 నెలల్లో చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల నమ్మకం మరింత పెరిగిందనడానికి ఈ ఫలితాలే నిదర్శనమని స్పష్టమవుతోంది.

# ప్రభుత్వ ప్రచారానికి ప్రైవేట్ ఏజెన్సీలు

**విజయవాడ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను ప్రభుత్వం ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించనుంది. అందుకోసం ఏజెన్సీ నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునేందుకు మార్చి 11వ తేదీన తుది గడువుగా నిర్ణయించింది. గడువులోగా దరఖాస్తు చేసుకున్న ఏజెన్సీల్లో ఒక దాన్ని ఎంపిక చేయనుంది.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ప్రచారం చేసేందుకు సమర్థవంతమైన ప్రైవేట్ ఏజెన్సీని నియమించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే కమ్యూనికేషన్ ఏజెన్సీ ఎంపిక కోసం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తుకు మార్చి 11వ తేదీని తుది గడువుగా నిర్ణయించింది. దరఖాస్తు చేసుకోవాల్సిన ఏజెన్సీలకు కొన్ని నిబంధనలను నిర్దేశించింది.ఆసక్తిగల ఏజెన్సీలు ఏడాదికి రూ.50 కోట్లు చొప్పున గత మూడేళ్లు టర్నోవర్ కలిగి ఉండాలి. అలాగే కనీసం 100 మంది జర్నలిజం, మీడియాలో నిష్ణాతులైన ఉద్యోగులు ఉండాలనే నిబంధనలు విధించింది. వీటితో పాటు సమాచార శాఖ అధికారులు పలు నిబంధనలు పెట్టారు. ఈ నిబంధనలకు సరిపోయిన ఏజెన్సీలు మాత్రమే ప్రభుత్వానికి ప్రచారం చేసేందుకు దరఖాస్తు చేసుకోవడానికి వీలుంటుంది. ఆ నిబంధనలు లేకపోతే, అటువంటి ఏజెన్సీలు తిరస్కరణకు గురవుతాయి. ప్రభుత్వ పథకాల ప్రచారం కోసం ఏటా వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటారు. అయితే జనవరిలోనే కమ్యూనికేషన్ ఏజెన్సీ ఏర్పాటుపై ప్రకటన విడుదల చేసినప్పటికీ, పరిపాలన పరమైన అంశాల్లో సరవణలు చేసి మళ్లీ తాజాగా నోటిఫికేషన్ జారీ చేశారు.ఎంపికైన ఏజెన్సీ ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలి. అలాగే ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి. సంప్రదాయ మీడియాతో పాటు దురదర్శన్, రేడియో, సోషల్ మీడియా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేయాలి. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలతో పాటు ఇతర ప్రముఖ భాషల్లోనూ ప్రచారం నిర్వహించాల్సి ఉంటుంది. అలాగే ప్రభుత్వ పాలన, అభివృద్ధిపై కథనాలను ఆయా మీడియాల్లో వచ్చేలా చూడాలి.మీడియా కవరేజ్, ట్రాకింగ్, విశ్లేషణ చేయడంతో పాటు వివిధ శాఖలకు చెందిన వార్తలను మీడియా సంస్థలకు తెలియజేయాల్సి ఉంటుంది. అవసరం మేరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు మీడియా ప్రముఖులతో ట్రిప్‌లను నిర్వహించాలి. సీఎంతో పాటు మంత్రులు, ఉన్నతాధికారుల ఇంటర్వ్యూలు ప్రముఖ వార్తా పత్రికలు, టీవీలు, ఎఫ్ఎం రేడియో చానళ్లలో వచ్చేలా చూడాలి. దేశ, విదేశాల్లోని మీడియా రంగ ముఖ్యులతో ప్రభుత్వ సమావేశాల గురించి తెలియజేయాలి. ప్రభుత్వ సానుకూల, ప్రతికూలతలపై ప్రజాభిప్రాయం సేకరించాల్సి ఉంటుంది. వాటికి అనుగుణంగా వ్యూహాలను సిఫార్సు చేయాల్సి ఉంటుంది.

## వీసీల రాజీనామాలపై దుమారం

-మొదటిపేజీ తరువాయి

డిమాండ్ చేశారు. దేశంలో స్వాతంత్రం వచ్చిన తరువాత ఎక్కడా, ఎప్పుడూ ఇలా వీసీలను బెదిరించి రాజీనామాలు చేయించిన ఘటనలు లేవని అన్నారు. గవర్నర్ నియమించిన విసి లని ఉన్నత విద్యా శాఖ మండలి చైర్మన్, కార్యదర్శులు ఏ విధంగా రాజీనామాలు చేయమని ఆదేశిస్తారు? ఒకేసారి 17 మంది వీసీలు రాజీనామా చేయడంపై జ్యుడీషియల్ విచారణ జరపాలని కోరాం. దీనిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధారాలు చూపాలంటూ సవాల్ విసిరారు. తీరా సభలో అన్ని వివరాలను ముందుంచడంతో, దానిపై సమాధానం చెప్పలేక దబాయింపులు, బుకాయింపులకు దిగారు. పరుష పదజాలంతో దూషణలకు తెగబడ్డారు. వీసీలు తప్పు చేస్తే విచారించండి, వారిపై చర్యలు తీసుకోండి, ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ ప్రభుత్వం మారగానే వైస్ ఛాన్సలర్లతో బలవంతంగా రాజీనామాలు చేయించడం దారుణం. ఇది మొత్తం విద్యా వ్యవస్థకే కళంకం.

మండలిలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ..వీసీల రాజీనామా లేఖల్లో 'బెదిరించినట్లు' అనే పదం ఎక్కడా లేదు. వైకాపా ఆరోపణలపై నిగ్గుతేల్చేందుకు ప్రివిలేజ్ కమిటీకి పంపాలని మంత్రి లోకేశ్.. స్పీకర్‌ను కోరారు. వీసీల రాజీనామా లేఖల్లో 'బెదిరించినట్లు' అనే పదం ఎక్కడా లేదని లోకేశ్ స్పష్టం చేశారు. వైకాపా నియమించిన వీసీలకు బేసిక్ ఇంగ్లిష్ గ్రామర్ కూడా రాదని ఎద్దేవా చేశారు. వీసీల రాజీనామా లేఖల్లో బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. "రాజీనామా చేసిన ఒక వీసీ.. రాజారెడ్డి చెల్లెలి కోడలు. రాజీనామా చేసిన ప్రసాద్‌రెడ్డి.. వైకాపా కార్యకర్త. జగన్ పుట్టినరోజు వేడుకలు వర్సిటీలో చేసిన వ్యక్తి ఈ ప్రసాద్ రెడ్డి" అని పేర్కొన్నారు. పార్టీ కోసం సర్వేలు చేయించిన ఘనత ఆనాటి వీసీలదని లోకేశ్ వ్యాఖ్యానించారు.

## పోసానిపై 20కు పైగా కేసులు



-మొదటిపేజీ తరువాయి

నేడు ఆయన పాలిట శాపంగా పరిణమించాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తో పాటు వారి కుటుంబసభ్యులను దూషించిన కేసులు వరసగా నమోదయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో ఫిర్యాదులు చేసినా నాడు పోలీసులు కేసు నమోదు చేయలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వరస కేసులు పోలీసులు నమోదవుతున్నాయి. దీంతో పోసాని కృష్ణమురళిని ఏపీ అంతటా తిప్పుతూ జైళ్లను మార్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.ఇప్పటికే పథ్నాలుగు నుంచి పదిహేడు కేసులు నమోదయ్యాయి. రాజంపేట సబ్ జైలులో ఉన్న పోసాని కృష్ణమురళిని ప్రస్తుతం పీటీ వారెంట్ పై నరసరావుపేటకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి మరొకచోటకు.. ఇలా ఏపీ అంతా ఆయనపై కేసులు నమోదు కావడంతో దాదాపు అన్ని సబ్ జైళ్లను చూపించే అవకాశముందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఒక కేసులో బెయిల్ వచ్చినా, మరొక కేసు రెడీగా ఉండటంతో ఆయన నాలుగు గోడల మధ్య నుంచి ఇప్పట్లో బయటకు వచ్చే అవకాశం లేదని న్యాయనిపుణులు సయితం అంగీకరిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోసానిపై వివిధ స్టేషన్లలో 30 పైగా ఫిర్యాదులు పోలీసులకు అందాయి. వాటిల్లో 17 కేసులు నమోదయ్యాయి. లేటెస్ట్‌గా మూడు జిల్లాలకు చెందిన పోలీసు అధికారులు రాజంపేట జైలుకి వెళ్లారు. గుంటూరుజిల్లా నరసరావుపేట టూ టౌన్ పోలీసులు, అనంతపురం రూరల్, అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసులు.. పోసానిని తమకు అప్పగించాలని రాజంపేట జైలు అధికారులకు పీటీ వారెంట్లు అందించారు. పోసానిని అప్పగిస్తే తీసుకెళ్లేందుకు వాహనాలు కూడా సిద్ధం చేసుకున్నారట.మూడు జిల్లాల పోలీసులు ఒకేసారి రావడంతో.. ముందుగా పోసానిని ఎవరికి అప్పగించాలనే దానిపై రాజంపేట పోలీసులు ఉన్నతాధికారులతో చర్చించారు. నిబంధనలు పరిశీలించిన అనంతరం పోసానిని పల్నాడుజిల్లా నరసరావుపేట పోలీసులకు అప్పగించారు. వైద్య పరీక్షల అనంతరం పోసానిని నరసరావుపేటకు తరలించారు. వరుసగా కేసులు.. పీటీ వారెంట్లు పోసానిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.పోసానితో పాటు వైసీపీ నేతలపై తీవ్రంగా మండిపడ్డారు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి. పోసాని ఒక మూర్ఖుడు. పోసాని లాంటి వాళ్లతో అప్పుడు తిట్టించి ఇప్పుడు గగ్గోలు పెడతారా? అని నిలదీశారు. తప్పు చేసిన వాళ్లను ఈ ప్రభుత్వం వదిలిపెట్టదన్నారుమొత్తం మీద పోసాని ఏపీ టూర్ వేయక తప్పదన్న సెటైర్లు సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి.

## మార్చి నెలలోనే డీఎస్సీ నోటిఫికేషన్



-మొదటిపేజీ తరువాయి


ఉపాధ్యాయ భర్తీ ప్రక్రియ జరుగుతుందని వెల్లడించారు. వర్గీకరణపై త్వరలోనే వన్ మ్యాన్ కమిషన్ నివేదిక ఇవ్వనుందని చెప్పారు. వైసీపీ హయాంలో ఒక్క టీచర్ పోస్టునూ భర్తీ చేయలేదని విమర్శించారు. టీడీపీ పాలనలోనే 70 శాతం ఉపాధ్యాయ నియామకాలు జరిగాయని మండలిలో మంత్రి లోకేష్ సమాధానం ఇచ్చారు. ఎట్టిపరిస్థితుల్లోనూ మార్చి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. డీఎస్సీ నోటిఫికేషన్ పై శాసన మండలిలో వైసీపీ సభ్యుల ప్రశ్నకు ఈరోజు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. నిరుద్యోగ యువకులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. వారందరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఒక్కసారి కూడా డీఎస్సీ నిర్వహించలేదు. ఒక్క టీచర్ పోస్టునూ భర్తీ చేయలేదు. దీనిపై వైసీపీ సమాధానం చెప్పాలి. ఉపాధ్యాయ నియామకాల్లో 1994 నుంచి చూస్తే.. 2,60,194 పోస్టులు భర్తీ చేశారు. అందులో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 1,80,272 పోస్టులు భర్తీ చేయడం జరిగింది. ఒక్క టీడీపీ హయాంలోనే 70 శాతం టీచర్ పోస్టులు భర్తీ చేయడం జరిగింది. నేను మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు డీఎస్సీ ఫైల్ పైనే మొదటి సంతకం చేశాను. అందులో భాగంగానే 02-07-24 తేదీన టెట్ నిర్వహించడం జరిగింది. 4.27 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 3.68 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు. 1.87 లక్షల మంది అర్హత సాధించారు. 03-10-24 నుంచి 21-10-24 వరకు టెట్ పరీక్షను పూర్తిచేయడం జరిగింది. వర్గీకరణపై వన్ మ్యాన్ కమిషన్ నివేదిక త్వరలోనే రాబోతోందని భావిస్తున్నాం. ఎట్టిపరిస్థితుల్లోనూ మార్చి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ సభ సాక్షిగా హామీ ఇస్తున్నా. ప్రతిపక్ష పార్టీ నేతలు నా శాఖకు సంబంధించి ప్రశ్నలు వేసి.. చర్చించేందుకు సిద్ధంగా లేరని, ఇది చాలా బాధాకరం. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకోవాలి" అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## సంపాదకీయం

# బట్టబయలవుతున్న యుఎస్ తీరు!

రష్యా భూతాన్ని చూపించి భయపెట్టి ఉక్రెయిన్ మెడలు వంచి అక్కడి ఖనిజసంపదను కొల్లగొట్టడానికి శాంతి చర్చల ముసుగులో అమెరికా చేసిన తొలి విడత భేటీ చివరకు బెడిసికొట్టింది. శాంతియుత దౌత్య చర్చలకు వేదికగా నిలిచే ఓవల్ కార్యాలయంలో శుక్రవారం చోటుచేసుకున్న అనూహ్య పరిణామాలు ఒక్కసారి ఉలికిపాటు కలిగించాయి. భేటీలో మొదట కొంతసేపు సామరస్యంగా సాగినా, భవిష్యత్తులో తమపై రష్యా ఏదైనా దురాక్రమణకు పాల్పడితే రక్షణ కల్పించాలని జెలెన్ స్కీ ఒత్తిడి చేయడం అమెరికా అధ్యక్ష, ఉపాధ్యక్షులకు నచ్చలేదు. వారి దృష్టిలో పుతిన్ నియంతకాదని, జెలెన్‌స్కీయే నియంత అన్న అభిప్రాయం నాటుకుంది. తరువాత శాంతి చర్చలకు సంబంధించి తాము చేసిన ప్రతిపాదనలను అంగీకరించాలని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ డిమాండ్ చేసిన తరువాతనే చర్చలు వేడెక్కడం ప్రారంభించాయి. భేటీ మొదట్లో ఉక్రెయిన్‌కు ఆయుధాల సరఫరా కొనసాగిస్తామని, అయితే ఆయుధాల సరఫరా కన్నా యుద్ధాన్ని ముగింప చేయడానికి, ఇతర అంశాలపై దృష్టి కేంద్రీకరించడానికే ప్రయత్నిస్తున్నామని ట్రంప్ వెల్లడించినా భేటీ బెడిసికొట్టిన తరువాత ఆ ఆలోచనలు మారుతున్నట్టు కనిపిస్తోంది. ఉక్రెయిన్ అస్తిత్వానికి భంగం కలిగించే అమెరికా ఆంక్షలకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ఎక్కడా రాజీపడలేదు. ఓవెల్ ఆఫీసులో అమెరికా అధ్యక్షుడు, మరో దేశాధ్యక్షుడి మధ్య జరిగిన అతిపెద్ద వాగ్వాదం ఇదే కావడం విశేషం. ఈ చర్చల తీరు పరిశీలిస్తే ఉక్రెయిన్, రష్యాల మధ్య వైరాన్ని మాపడానికి మధ్యవర్తిత్వం వహించే అగ్రరాజ్యం ఏకపక్షంగా రష్యాకే వత్తాసు పలుకుతూ ఉక్రెయిన్‌ను బెదిరించడం, హెచ్చరించడం కనిపించింది. అయితే ట్రంప్ హెచ్చరికలకు ఏమాత్రం బెదరకుండా జెలెన్ స్కీ గట్టిగానే సమాధానం ఇచ్చారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఓ హంతకుడని, ఆయనతో రాజీపడే ప్రసక్తే లేదని జెలెన్ స్కీ నిర్భయంగా చెప్పారు. అయితే జెలెన్ స్కీ వాదనకు అవకాశం సరిగ్గా ఇవ్వలేదు. ఆయనపై ఎదురు దాడి కనిపించింది. ఉక్రెయిన్‌కు అమెరికా చేసిన సాయానికి కూడా కృతజ్ఞతలు చెప్పడం లేదని జెలెన్ స్కీపై అమెరికా నేతలు ఆక్షేపించారు. వాస్తవాలను పరిశీలిస్తే 2022 నుంచి రష్యాతో యుద్ధం మొదలైనప్పటి నుంచి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ అమెరికా తమకు సాయం చేస్తున్నందుకు కనీసం 33 సార్లయినా అమెరికాకు, ఇదివరకటి అధ్యక్షుడు జో బైడెన్‌కు కృతజ్ఞతలు తెలిపిన సంఘటనలు ఉన్నాయి. అవన్నీ పరిగణనలోకి తీసుకోకుండా ట్రంప్ ప్రభుత్వం ఏదో ఒకసాకు చూపించి జెలెన్ స్కీని అవమానించడమే అన్నట్టు ఈ భేటీ సాగింది. భేటీ నుంచి మధ్యలోనే జెలెన్ స్కీ బయటకు వెళ్లిపోయారు. అర్థాంతరంగా భేటీ ముగిసాక జెలెన్ స్కీ ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్‌నకు క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. ట్రంప్, పుతిన్ మధ్య సంబంధం పైనా జెలెన్ స్కీ స్పందిస్తూ ట్రంప్ తటస్థంగా ఉండాలని, తమ వైపే ఉండాలని తాను కోరుకుంటున్నట్టు చెప్పారు. అమెరికా సాయం లేనిదే రష్యా సైన్యాలను ఢీకొనడం సాధ్యం కాదన్న అభిప్రాయంతో ఉన్నారు. కానీ ట్రంప్ మాత్రం జెలెన్ స్కీపై వ్యతిరేక భావంతోనే ఉన్నారు. శాంతి చర్చలకు జెలెన్ స్కీ తిరిగి వచ్చినప్పటికీ అందుకు తాను సిద్ధంగా లేనని, పైగా జెలెన్ స్కీ శాంతిని కోరుకోకుండా మరేదో ఆశిస్తున్నారని ట్రంప్ తెలిపారు. ఈ భేటీ అర్థాంతరంగా ముగిసిపోవడాన్ని రష్యా ఎద్దేవా చేసింది. అమెరికా పట్ల అమర్యాదగా ఉన్న ఉక్రెయిన్‌కు ఈ పరిణామం గట్టిదెబ్బ అని, జెలెన్ స్కీకి ఇలా జరగాల్సిందే అని దుయ్యబట్టింది. శుక్రవారం నాటి భేటీ తరువాత ఐరోపా దేశాల్లో ప్రకంపనలు కనిపించాయి. ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్ తదితర ఐరోపా దేశాలు ఉక్రెయిన్‌కు తమ అండదండలను పునరుద్ఘాటించాయి. ఐరోపా దేశాలకు, అమెరికాకు మధ్య కొనసాగుతున్న అట్లాంటిక్ కూటమి విషయంలో అమెరికా రష్యా మైత్రి వల్ల వివాదాస్పద పరిస్థితి ఏర్పడవచ్చని, అందుకనే ఐరోపా దేశాలన్నీ ఉక్రెయిన్‌కు మద్దతు ఇచ్చే విషయంలో సమైక్యంగా, పటిష్టంగా ఉండాలని ఐరోపా యూనియన్ విదేశాంగ విధానం చీఫ్ కజా కల్లాస్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పుడు స్వేచ్ఛా ప్రపంచానికి కొత్త నాయకత్వం అవసరమని ఆమె పిలుపునిచ్చారు. ఐరోపా యూనియన్ దీన్ని ఒక సవాలుగా తీసుకోవాలని హెచ్చరించారు. ఉక్రెయిన్‌పై యుద్ధం విషయంలో భవితవ్యంపై చర్చించడానికి లండన్‌లో ఐరోపా దేశాల నాయకులు సమావేశం అవుతున్నారు. ఇదే విధంగా ప్రత్యేక ఐరోపా సదస్సు కూడా మార్చి 6న యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా నేతృత్వంలో ఏర్పాటవుతోంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీకి భరోసా ఇస్తూ యూరోపియన్ నేతలు సందేశాలు పంపిస్తున్నారు. 'మీరు ఒంటరివారు కాదు, మీ వెంట మేం ఉన్నాం' అని పోలేండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్ వెల్లడించారు. జర్మనీ, ఇటలీ, స్వీడన్, న్యూజిల్యాండ్ ఈ విధంగా ఐరోపా దేశాలన్నీ తమ ఎక్స్ ద్వారా సందేశాలు పంపించడం విశేషం. దీనికి జెలెన్ స్కీ స్పందిస్తూ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదిలా ఉండగా బైడెన్ ప్రభుత్వ కాలంలో ఉక్రెయిన్‌కు బిలియన్ల డాలర్ల కొద్దీ ఆర్థికసాయం అందించడానికి, అలాగే నౌకల ద్వారా ఆయుధాలను సరఫరా చేయడానికి తీసుకున్న నిర్ణయాలు ఇప్పుడు రద్దయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఉక్రెయిన్ రాజకీయ విశ్లేషకులు వొలొడిమీర్ ఫెసెంకో తన అభిప్రాయం వెల్లడించడం గమనార్హం.

# అసమాన ప్రతిభాశాలి వెంకటసుబ్బన్న



కడప వెంకటసుబ్బన్న. తెలుగు సాహిత్యంలో అసమాన ప్రతిభాశాలి. అవధాన ప్రక్రియలో అందె వేసిన చేయి. సహస్రాధిక అవధాన కార్యక్రమ నిర్వహణా దురందరులు. అవధానాలు మాత్రమే కాక, పురాణ ప్రబందాలను అలవోకగా రచించిన సవ్యసాచి. సి.వి. సుబ్బన్న.(కడప వెంకటసుబ్బన్న) అద్భుతమైన ప్రతిభ, అనన్యసామాన్యమైన వ్యుత్పత్తి, అసాధారణమైన అభ్యాసం కలిగిన శతావధాని. వర్ణన, సమస్యాపూరణం, వ్యస్తాక్షరి, న్యస్తాక్షరి, నిషేధాక్షరి మొదలైనా ఏ అంశాన్నయినా అలవోకగా నిర్వహించగలిగిన సరస్వతీ పుత్రుడు. వెయ్యికి పైగా అవధానాలు నిర్వహించిన ఘనత ఆయనదే. సుబ్బన్న కడప జిల్లా ప్రొద్దుటూరు లో నవంబరు 12 , 1929 న కడప రంగమ్మ చెన్నప్ప దంపతులకు జన్మించారు. ప్రాథమిక విద్య ప్రొద్దుటూరులో, సెకండరీ విద్య అనీబిసెంట్ మునిసిపల్ హైస్కూలులో, ఇంటర్మీడియట్ మదనపల్లి అనీబిసెంట్ కళాశాలలో జరిగింది. తరువాత డిగ్రీ, ఎం.ఎ. ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి పూర్తి చేశారు. కె.సుబ్బ రామప్ప పర్యవేక్షణలో అవధాన విద్య అనే విషయం పై పరిశోధనచేసి మైసూరు విశ్వవిద్యాలయం నుండి 1981లో పి.హెచ్.డి పట్టాను పొందారు. అదే సంవత్సరం అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వారు గౌరవ డాక్టరేటుతో ఆయనను సత్కరించారు. ఆంధ్ర దేశాన్ని అవధానాలతో ఉర్రూతలూపి, పద్యాన్ని పశువుల కాపరి దాకా తీసుకుపోయిన తిరుపతి వేంకటకవులు గ్రంథాలు రచించి తమ పద్యావిద్యా ప్రతిభను ప్రదర్శించినట్లే, సి.వి. సుబ్బన్న శతావధాని కూడా శతానేక అవధానాలు చేసి పదికి పైగా పద్య గ్రంథాలు రచించారు. సుబ్బన్న అనేక ప్రాంతాల్లో చేసిన అవధానాల్ని క్రోడీకరించి మూడు సంపుటాలుగా ముద్రించారు. ఆమూడింటిని కలిపి శతావధాన ప్రబంధం త్రిపుటిః పేరుతో బృహద్గ్రంథాన్ని ప్రచురించారు. శ్రీ భద్రాచల రామదాస ప్రబంధం, దివ్యలోచన ప్రబంధం (ధనుర్దాసు) భోజకువింద చరిత్రము, గోపవధూ కైవల్యము, త్రివేణి, దుర్భిక్షము, పల్లెపదాలు, కళావాహిని, తీయని త్రోవ, నైవేద్యము, అష్టావక్రుడు, పురందరదాసు, కుంతి, చెంచులక్ష్మి (నాటకం), శ్రీ వీరాంజనేయ శతకం, శ్రీకృష్ణశతకం, శ్రీ రామలింగేశ్వర శతకం, శ్రీ వేంకటేశ్వర శతకం అనే గ్రంథాల్ని రచించి ప్రచురించారు. అవధాన విద్యను గూర్చి ఆయన రచించిన సిద్ధాంత గ్రంథాన్ని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం వారు ముద్రించారు. 'శ్రీ వ్యాసవిలాస ప్రబంధము'ను డాఎసి.వి.సుబ్బన్న 2004లో మొదటి ముద్రణగా వెలువరించారు. తర్వాతి సంవత్సరమే ఇది రెండవ ముద్రణకు నోచుకొని, అశేష ప్రజాదరణ పొందింది. అష్టాదశ పురాణాల రచనయే గాకుండా పంచమ వేదమైన భారత రచనకు నడుం బిగించి, మహావిష్ణువు అవతారమైన వ్యాసుని జీవిత పూర్వాపరాలను ప్రబంధంగా రచించడం ద్వారా ప్రతిభ తేట తెల్ల మయింది. శ్రీ వ్యాసవిలాస ప్రబంధము'లో ఏడుఆశ్వాసాలలో... ప్రతి ఆశ్వాసంలోనూ కథను సక్రమంగా నడిపించటానికి, ఆయా సన్నివేశాలకు ప్రత్యేక శీర్షికలుంచటం, అరుంధతీ పాణి గ్రహణంతో ప్రథమాశ్వాసం ప్రారంభమై, తర్వాత పరాశర జననం, వసురాజు, శుక్తిమతి మత్స్యగంధి వృత్తాంతాలు, సద్యోగర్భంలో వ్యాసుడు మత్స్యగంధికి పరాశరునికి జన్మించటం, శంతనుడు గాంగేయుని భీష్మ ప్రతిజ్ఞ తదితర అంశాలను మూలాన్ని విభేదించకుండా రాయడం అద్భుత రచనా సృష్టికి, సామర్థ్యానికి తార్కాణం. 2007లో ప్రథమ ముద్రణగా వెలువరించిన ప్రబంధం 'భద్రాచల శ్రీరామదాస ప్రబంధము', భద్రాచల రామదాసుగా ప్రసిద్ధి పొందిన కంచెర్ల గోపన్న జీవిత చరిత్రను, ఆనాటి చారిత్రక విశేషాలను పద్య ప్రబంధంగా సుబ్బన్న రచించారు. సంస్కృత సమాస భూయిష్టంగా పద్యాన్ని ఎలా కూర్చారో, తేట తెలుగు పదాలతో పద్యాన్ని అలాగే భావం, విషయం, పటుత్వం తగ్గకుండా జేయగలిగిన గొప్ప ప్రతిభాశాలి. సుబ్బన్న. మొదటి అవధానం ప్రొద్దుటూరులో 1950వ సంవత్సరంలో శివరాత్రి పర్వదినం నాడు చేశారు. చివరి అవధానం 1997లో ఫిబ్రవరి 25వ తేదీన పేరాలలో చేశారు. ఈ మధ్య కాలంలో అంటే 47 సంవత్సరాల పాటు వెయ్యికి పైగా అష్ట, శతావధానాలు చేశారు. భారత దేశమంతా తిరిగి అవధాన ప్రతిభా సామర్థ్యాన్ని నిరూపించు కొన్నారు. షష్టిపూర్తి తర్వాత కూడా ధారణ తగ్గకుండా అవధానాలు చేసి అందరి మెప్పులు పొందిన సరస్వతీ పుత్రులు సుబ్బన్న శతావధాని. సాహిత్య రంగంలో లబ్ధప్రతిష్ఠులైన దేవులపల్లి కృష్ణ శాస్త్రి, చెలమచెర్ల రంగాచార్యులు, కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి, డా.దివాకర్ల వేంకటావధాని, వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి , గంటిజోగి సోమయాజి, దీపాల పిచ్చయ్య శాస్త్రి, మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి , డా.పుట్టపర్తి నారాయణాచార్యులు, దాశరథి, డా.సి.నారాయణరెడ్డి, ఆరుద్ర వంటి వారెందరో పృచ్ఛకులుగా సుబ్బయ్య అవధానాలలో పృచ్ఛకులుగా వ్యవహరించిన గొప్పతనాన్ని మూట కట్టుకున్నారు. ప్రబంధ రచనలో, కవిత్వ పటుత్వ సంపదలో సాటిలేని మేటిగా పేరెన్నిక గన్నారు. పద్యానికి కాలం చెల్లిందను కొంటున్న కాలంలో, పెద్ద కావ్యాలకు ఆదరణ కరువు అవుతున్నది అనుకునే సమయంలో ఛందోబద్ధంగా అద్భుత ప్రబంధాల్ని రచించి సహృదయ పాఠకుల, శ్రోతల మన్ననలను పొందిన సి.వి.సుబ్బన్న శతావధాని ప్రజ్ఞ అనన్య సామాన్యం. అవధాన ప్రక్రియను తిరుపతి వేంకట కవులు కొప్పరపు సోదరుల తర్వాత విశేషంగా వ్యాప్తి చేసిన సాహితీవేత్తగా సుబ్బన్నకు పేరుంది. 1964లో గుర్రం జాషువా అధ్యక్షతన వీరికి భట్టిప్రోలులో కనకాభిషేకము, గజారోహణ మహోత్సవం జరిగింది. ఆయనకు పది పర్యాయాలు కనకాభిషేకం జరిగింది. 1965లో దీపాల పిచ్చయ్యశాస్త్రి అధ్యక్షతన బెజవాడ గోపాలరెడ్డిచే అవధాని ఎడమ కాలికి గండ పెండేరము తొడగ బడింది. 1981లో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాల యం, అనంతపురం వారిచే గౌరవ డాక్టరేటు పొందారు. అనేక సన్మానాలు, సత్కారాలు పొందారు. విశాఖలోని లోక్ నాయక్ ఫౌండేషన్ అందించే విశిష్ట పురస్కారం, మద్దిలపాలెంలోని కళాభారతి ఆడిటోరియంలో మాజీ ముఖ్యమంత్రి రోశయ్య చేతుల మీదుగా పురస్కార గ్రహీతగా నిలిచారు. సరస్వతీ పుత్ర, అవధాని పితామహ బిరుదులు పొందారు. సుబ్బయ్య మార్చి 5, 2017న హైదరాబాదులో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాసను విడిచారు.

# విలక్షణ నటుడు కొంగర జగ్గయ్య




కొంగర జగ్గయ్య విలక్షణ నటుడు. ఎన్టీఆర్ ఏఎన్నార్ లతో పాటు, విశే ష ప్రేక్షకాదరణ, అశేష అభిమాను లను పొందిన నటుడు. ధరించిన పాత్ర ఏదైనా తన విలక్షణమైన నటనతో ఆ పాత్రకు ప్రాణప్రతిష్ట చేసి ఒక ప్రత్యేకతను, నిండు తనాన్ని, హుందా తనాన్ని సంతరిం ప జేసిన విశిష్ట వ్యక్తి జగ్గయ్య. జగ్గయ్య సినీ నటుడే కాదు ఒక రచయిత, సాహిత్యకారుడు, కళా వాచస్పతి, చిత్రకారుడు, పాత్రికే యుడు, సంపాదకుడు, రాజకీయ వేత్త. ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంలో అనౌన్సర్. "ఆకాశవాణి... వార్తలు చదువుతుంది కొంగర జగ్గయ్య" అంటూ కంచు కంఠంతో ఆయన వార్తలు చదివిన సంగతి ఆనాటి శ్రోతలకు విదితమే. కొంగర జగ్గయ్య (డిసెంబర్ 31, 1928 – మార్చి 5, 2004) మాజీ పార్లమెంటు సభ్యుడు, ఆకాశ వాణిలో తొలితరం తెలుగు వార్తల చదువరి. సినిమాలలోను, అనేక నాటకాలలోను వేసిన పాత్రల ద్వారా ఆంధ్రులకు జగ్గయ్య సుపరిచితుడు. మేఘ గంభీరమైన ఆయన కంఠం కారణంగా "కంచు కంఠం" జగ్గయ్యగా, "కళా వాచస్ప తి"గా పేరు గాంచాడు. శివాజీ గణే శన్ నటించిన చిత్రాలు తెలుగులోకి అనువదించిన అన్ని సందర్భాల్లో జగ్గయ్యే కంఠం వినిపించేది. 'కళా వాచస్పతి' అనేది జగ్గయ్యకు ప్రదానం చేసిన బిరుదు కాదు. అది ఢిల్లీ లోని అంతర్జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఇచ్చిన గౌరవ డాక్టరేటు. స్వాతంత్ర్యోద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. ఉద్యమ పోరాటంలో పాల్గొంటూ అజ్ఞాత వాసంలో తలదాల్చు కునేందుకు వచ్చిన అంతర్రాష్ట్ర సమర యోధు లకు తన ఇంటిలో ఆవాసం కల్పిం చిన దేశ భక్తుడు జగ్గయ్య. జగ్గయ్య గుంటూరు జిల్లాలోని తెనాలికి సమీపంలో దుగ్గిరాల దగ్గర మోరంపూడి అనే గ్రామంలో, 1928, డిసెంబర్ 31 న ధనవం తుల కుటుంబంలో జన్మించాడు. 11 సంవత్సరాల పిన్న వయసులో రామాయణంలోని లవుడి పాత్రను బెంగాలీ రచయిత ద్విజేంద్రలాల్ రాయ్ వ్రాసిన సీత అనే ఒక హిందీ నాటకంలో పోషించాడు. గుంటూరు లోని ఆంధ్రా క్రిస్టియను కాలేజీలో ఎన్.టి.రామారావు, కొంగర జగ్గ య్య ఇద్దరు సహ విద్యార్థులు. వీళ్ళిద్దరూ కలిసి ఎన్నో నాటకాలు ప్రదర్శించారు. జగ్గయ్య మూడు సంవత్సరాల పాటు వరుసగా ఉత్తమ నటుడు పురస్కారం పొందాడు. ఇంటర్మీడియట్ తరువాత కొంత కాలం "దేశాభిమాని" అనే పత్రికలో ఉప సంపాదకుడిగానూ, ఆ తర్వాత "ఆంధ్రా రిపబ్లిక్" అనే ఆంగ్ల వారపత్రికకు సంపాదకుడి గానూ పనిచేశాడు. ఢిల్లీలో "ఆల్ ఇండియా రేడియో"లో మూడు సంవత్సరాల పాటు వార్తలు చదివే ఉద్యోగం చేసాడు. చిత్రకారుడు అడవి బాపిరాజు వద్ద చిత్రలేఖనం లో శిక్షణ పొందాడు. 1950ల నుండి 1970ల వరకు తెలుగు చిత్ర పరిశ్రమకు ఎనలేని సేవ చేసాడు. జగ్గయ్య దాదాపు 500కు పైగా చిత్రాలలో, వంద సినిమాల్లో హీరోగా, మరో వంద సినిమాల్లో సహ కథానాయకుడిగా నటించాడు. రెండువందల చిత్రాల్లో క్యారక్టర్ నటుడుగా రాణించాడు. ఎన్.టి.రామారావుతో కలిసి విజయవాడలో రవి ఆర్ట్ థియేటర్ స్థాపించి ఎన్నో నాటకాలు వేసి పరిషత్తు పోటీలలో బహుమతులు గెలుచుకున్నాడు. బుచ్చిబాబు రాసిన దారిన పోయే దానయ్య నాటిక జగ్గయ్యకు పేరు తెచ్చి పెట్టింది. ఎన్.టి. రామారావు, జమున, సావిత్రి, గుమ్మడి, ముక్కామల వంటి నటీనటులతో రంగస్థలం మీద నటించిన జగ్గయ్య ఎందరు నటులకో మార్గదర్శకుడు. నటి సావిత్రి నాట్యానికే పరిమితమైన ఆరోజుల్లో తను రచించిన 'బలిదానం' అనే నాటకం ద్వారా రంగస్థల నటిగా మార్చిన ఘనత జగ్గయ్యకు దక్కుతుంది. 100కు పైగా సినిమాలలో డబ్బింగు చేసాడు. తమిళ చిత్రరంగ నటుడు శివాజీ గణేశన్ నటించిన తెలుగు సినిమాలలో జగ్గయ్యే గాత్రధారణ చేసేవాడు. అంతేకాదు తెలుగులోకి డబ్బింగు చేసిన జురాసిక్ పార్క్ అనే ఆంగ్ల చిత్రంలో రిచర్డ్ అట్టెంబరో పాత్రకు తన గాత్రాన్ని అరువు ఇచ్చాడు. అల్లూరి సీతారామరాజులో పోషించిన రూథర్ ఫర్డ్ పాత్ర ఆయన జీవితంలో మరపురానిది. ఆ సినిమా తీసే నాటికి రూథర్ ఫర్డ్ చరిత్ర మరచి పోయిన వ్యక్తి కాదు. రూథర్ ఫర్డ్ ఎలా ఉంటాడో, ఎలా ప్రవర్తించేవాడో తెలిసిన వాళ్ళు అప్పటికి చాలా ఉన్నారు. 1940 వరకు ప్రభుత్వ సర్వీసులో ఉన్నా డు. కృష్ణా జిల్లా, గుంటూరు, కడప తదితర ప్రాంతాల్లో పనిచేశాడు. వారిని కలిసి, జగ్గయ్య రూథర్ ఫర్డ్ ప్రవర్తన గురించి, మనస్తత్వం గురించి తెలుసు కున్నాడు. రూథర్ ఫర్డ్ చాలా మంచి వ్యక్తి అని, సీతా రామరాజు అంటే ఆయనకు గౌరవం ఉండేదని తెలుసు కున్నాడు. అయితే రూథర్ ఫర్డ్ బ్రిటిష్ ప్రభుత్వానికి విధేయుడుగా, సేవకుడిగా అతను సీతారామ రాజును పట్టుకోక తప్పని స్థితి గురించి అవగాహన కలిగాక, జగ్గయ్య చిత్ర రచయిత మహారథిని కలిసి ఆ పాత్రను రొటీన్ విలన్ లా కాకుండా విధి నిర్వహణకు బద్ధుడై ఉండే హుందా అయిన వ్యక్తిలా మార్చి వ్రాయాలని కోరాడు. అలా ఆ పాత్ర చిత్రణ మార్చడంతో ఆ పాత్ర నిలబడడంతో బాటు సీతా రామరాజు పాత్ర మరింతగా హిట్ అయింది. ఆ సినిమా చూశాక పి.వి.నరసింహారావు జగ్గయ్యకు ఫోన్ చేసి "మీ పాత్ర పోషణ అద్భుతం." అని ప్రశంసించారట. 1967లో నాలుగవ లోక్‌సభకు జరిగిన ఎన్నికలలో ఒంగోలు నియోజక వర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి, 80 వేల ఓట్ల మెజారిటీతో గెలిచాడు. లోక్ సభకు ఎన్నికైన తొలి దక్షిణాది, తొలి భారతీయ నటుడు జగ్గయ్య కావడం విశేషం. 1930లో గాంధీజీ నాయకత్వంలో జరిగిన సహాయ నిరాకరణోద్యమం నేపథ్యంలో డాన్సులు, డ్యుయెట్ల వంటి ఆకర్షణలు లేకుండా "పదండి ముందుకు" తీశారు. ఈ తొలి రాజకీయ చిత్రానికి రాష్ట్ర ప్రభుత్వం 50,000 రూపాయల పురస్కారాన్ని ఇచ్చింది. ఈ సినిమా రష్యాలో తాష్కెంట్ ఫిల్మ్ ఫెస్టివల్ తో బాటు మరికొన్ని నగరాల్లో ప్రదర్శితమైంది. సంభాషణలతో బాటు చిత్రం చివర్లో వచ్చే 'మంచికి కాలం తీరిందా' అనే పాటను కూడా జగ్గయ్యే వ్రాశాడు. ఇది మహమ్మద్ రఫీ పాడిన తొలి తెలుగు పాట. కృష్ణ ఒక చిన్న పాత్ర చేశాడు. మోహన్ బాబు నిర్మించిన 'కుంతీ పుత్రుడు' లో జగ్గయ్య చివరిసారిగా నటించారు. నోబెల్ పురస్కారము అందుకున్న రవీంద్రుని గీతాంజలిని "రవీంద్ర గీతా" అనే పేరుతో తెలుగులోకి అనువదించాడు. గీతాంజలికి ఇది తొలి తెలుగు అనువాదం. రవీంద్ర నాథ ఠాగూరు రాసిన నాటకం "సాక్రిఫైస్" (%ఋఖఎతీఱటఱషవ%) ను తెలుగులోకి "బలిదానం" అనే పేరుతో అనువదించాడు. భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన "పద్మభూషణ్" తో సత్కరించింది. ఢిల్లీ లోని సంస్కృత విశ్వ విద్యా లయం "కళా వాచస్పతి"అనే బిరు దుతో జగ్గయ్యను సత్కరించింది. తెలుగు విశ్వ విద్యాలయం గౌరవ "డాక్టరేటు"తో సత్కరించింది. తమిళనాడు ప్రభుత్వం "కలైమా మణి" బిరుదు నిచ్చింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం "కళాప్రపూర్ణ" బిరుదుతో సత్కరించింది. 2004, మార్చి 5 న 76 సంవత్సరాల వయసులో చెన్నైలో గుండెపోటుతో జగ్గయ్య మరణించాడు.

# ఎస్‌బిఐ సర్వీస్ పాయింట్‌ని ప్రారంభించడం సంతోషకరం




బిజెపి జిల్లా అధ్యక్షురాలు ఐనంపూడి శ్రీదేవి.

**ఆచంట మార్చి 4 ప్రజాజ్యోతి న్యూస్ :** ఎస్బిఐ సర్వీస్ పాయింట్ ని ఆచంట మండలం కొడమంచిలి గ్రామంలో ప్రారంభించడం సంతోషకరమైన విషయమని బిజెపి జిల్లా అధ్యక్షురాలు ఐనంపూడి శ్రీదేవి అన్నారు. సోమవారం ఆచంట మండలం కొడమంచిలి గ్రామంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు ఐనంపూడి శ్రీదేవి చేతుల మీదుగా ఎస్బిఐ కస్టమర్ సర్వీస్ పాయింట్ ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షురాలు ఐనంపూడి శ్రీదేవి మాట్లాడుతూ కొడమంచిలి గ్రామ ప్రజలకు నిత్యం బ్యాంకు సేవలు అందుబాటులో ఉండే విధంగా బ్యాంకింగ్ రంగంలో అగ్రగామి అయినటువంటి ఎస్బిఐ సర్వీస్ పాయింట్ ప్రారంభించడం ఈ గ్రామ ప్రజలకు ఎంతో మేలు అని ఆమె అన్నారు. తదనంతరం ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ రాజశేఖర్ మాట్లాడుతూ,ఎస్బిఐ మహిళా శక్తి పథకంలో భాగంగా కొడమంచిలి గ్రామంలో చదువుకున్న గృహనీలను ప్రోత్సహించాలనే మంచి ఉద్దేశంతో కె కల్పన కి ఈ సర్వీస్ పాయింట్ ను మంజూరు చేయడం జరిగిందని, అంతేకాకుండా ఇది బ్యాంకుకు అనుసంధానంగా పనిచేస్తుందని తెలియజేశారు. కాగా ఈ సర్వీస్ పాయింట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా పేమెంట్ కంపెనీ ప్రతినిధి జి. లాల్ కిషోర్ చూడడం విశేషం

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల ఘనవిజయం

మొత్తం పోలైన ఓట్లు2,18,997..
పేరాబత్తుల కు1,24,702 ఓట్లు పోలు. .
రెండవ స్థానంలో దిడ్ల..47,241 ఓట్లు పోలు..
చెల్లని ఓట్లు19,789..



**ఏలూరు, మార్చి,4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం అవసరమైన కోటాకు మించి ఓట్లు సాధించి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. సోమ, మంగళ వారాల్లో స్థానిక సర్. సిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నిక ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఎన్నికల పరిశీలకులు శ్రీధర్, రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్ అభ్యర్థులు వారి ఏజెంట్ల సమక్షంలో నిర్వహించారు. 28 టేబుళ్లపై సోమవారం ఉదయం 8.00 గంటల కు ప్రారంభించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ మంగళవారం మధ్యాహ్నం 1.30 గంటకు పూర్తయింది. ఈ ఎన్నికల్లో మొత్తం పోలైన 2,18,997 ఓట్ల లెక్కింపులో 19,789 చెల్లని ఓట్లు పోను మిగిలిన 1,99,208 వ్యాలీడ్ ఓట్లలో పేరా బత్తుల రాజశేఖరం కు 1,24,702 ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో పోటీచేసిన పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులుకు 47,241 ఓట్లు, జి.వి. సుందర్ కు 16,183 ఓట్లు లభించాయి. మొత్తం 8 రౌండ్లలో 1,24,702 ఓట్లతో పేరాబత్తుల రాజశేఖరం సాధించారు. పేరాబత్తుల రాజశేఖరం డిటైల్ తొలి కౌంటింగ్ లోనే 1,24,702 ఓట్లు లభించడంతో ఎన్నికల కమీషన్ ఆమోదంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కు ధృవపత్రాన్ని అందజేశారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా ప్రశాంత వాతావరణంలో సాగేందుకు అడిషనల్ ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు,డిఎస్పీ శ్రావణ కుమార్ భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మొదటి రౌండ్ నుంచి ఆదిక్యతే.. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కు మొదటి రౌండులో 16,520, రెండవ రౌండులో 16,212, 3వ రౌండ్ లో 16,191, 4వ రౌండ్ లో 15,482, 5వరౌండ్ లో 15,632, 6వ రౌండ్ లో 16,254, ఏడవ రౌండ్ లో 16,040, 8వ రౌండ్ లో 12,371, మొత్తం 1,24,702 ఓట్లు లభించాయి.

పి డి ఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులుకు మొదటి రౌండులో 5,815, రెండవ రౌండులో 5,421, 3వ రౌండ్ లో 5,570, 4వ రౌండ్ లో 6,446, 5వరౌండ్ లో 6,413, 6వ రౌండ్ లో 5,949, ఏడవ రౌండ్ లో 5,654, 8వ రౌండ్ లో 5,973 మొత్తం 47,241 ఓట్లు లభించాయి.

జి.వి. సుందర్ కు మొదటి రౌండులో 1,968, రెండవ రౌండులో 2,238, 3వ రౌండ్ లో 2,119, 4వ రౌండ్ లో 2,484, 5వరౌండ్ లో 2,208, 6వ రౌండ్ లో 1,741, ఏడవ రౌండ్ లో 2,106, 8వ రౌండ్ లో 1,319 మొత్తం 16,183 ఓట్లు లభించారు.

**ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులకు పోలైన ఓట్ల వివరాలు..**

పేరాబత్తుల రాజశేఖరం 1,24.702,కాట్రు నాగబాబు 565,షేక్ హుస్సేన్ 394,కట్టా వేణుగోపాల కృష్ణ(వేగోకట్టా), 1,017,కాంద్రేగుల నరసింహం 364,కాళ్ళూరి కృష్ణమోహన్ 190,కుక్కల గోవిందరాజు 269,కునుకు హేమకుమారి 956 కైల లావణ్య 365,గౌతం బాబు కొల్లు 317,చిక్కాల దుర్గారావు, 665,తాళ్లూరి రమేష్, 201,దత్తాత్రేయ నోరి, 567, దిడ్ల వీర రాఘవులు(డి.వి. రాఘవులు), 47,241దొరబాబు యాళ్ల, 303,నీతిపూడి సత్యనారాయణ, 161,పినిపే నాగభూషణ వర్మ 68, పిప్పళ్ళ సుప్రజ 479,పేపకాయల రాజేంద్ర(శుభ) 199,బొడ్డు శ్రీనివాసరావు 152,బొమ్మనబోయిన వి.ఎస్.ఆర్. మూర్తి 119,బొమ్మిడి సన్నీరాజ్ 398,బండారు రామమోహన్ రావు 709,భీమేశ్వరరావు చిక్క 254,మాకి దేవీప్రసాద్ ,146 మెర్ల శాస్త్రులు 103,మోకన అంబేద్కర్ 129, రాజపూడి 95, జి.టి. రామారావు 39, రేవులగడ్డ ముఖేష్ బాబు 96 ,వానపల్లి శివగణేష్ 772,శ్రీనివాస్ విష్ణువర్ధుల 190 ,యం. శ్రీనివాసరావు(యం.ఎస్.ఆర్) 41,జి.వి. సుందర్ 16,183, హాసన్ షరీఫ్ లకు 759 ఓట్లు పోలయ్యాయి.

# మాజీ స్పీకర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు




**ఆముదాలవలస, ప్రజా జ్యోతి న్యూస్ :** వైయస్సార్ పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ గా ఇటీవల నియమితులైన కురసాల కన్నబాబు మాజీ స్పీకర్ తమ్మినేని సీతారా%శీ% ను కలుసుకున్నారు. మంగళవారం ఆమదాలవలసలో తన నివాసానికి వచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కురసాల కన్నబాబు కి తమ్మినేని శుభాకాంక్షలు తెలియజేశారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కన్నబాబుకి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ గా పదవి ఇవ్వడం శుభపరిణామం అన్నారు. ఈ సందర్భంగా తమ్మినేని సాలువతో కురసాల కన్నబాబు ను సత్కరించారు. అనంతరం తమ్మినేని నివాసంలో సీతారాం వాణి దంపతులతో కన్నబాబు ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్,భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాస రావు, రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట సత్యన్నారాయణ,వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు,ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ ,జిల్లా వైకాపా అధికార ప్రతినిధి కోట గోవింద రావు, పొందూరు మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ , ఎ.ఎం.సి మాజీ ఛైర్మెన్ బాడాన సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి ఓటమి మొదలైంది

- ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి రఘువర్మ ఓటమి
- కూటమి పాలనపై వ్యతిరేకతను స్పష్టం చేసిన టీచర్లు
- వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు



**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్ :** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గాదె శ్రీనివాసుల నాయుడు గెలుపొందిన సందర్భంగా వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటమితో కూటమి ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందన్నారు. అధికారం చేపట్టిన నాటి నుండి కూటమి నాయకులు చేస్తున్నా ప్రజా వ్యతిరేక పాలనకు ఉపాధ్యాయులు తమ ఓటు తో గట్టి గుణపాఠం చెప్పారన్నారు. బూటకపు హామీలతో అధికారం చేపట్టి తొమ్మిది నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయలేక చంద్రబాబు చేతులెత్తేశారని అన్నారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం దగా చేసిందని , చంద్రబాబు చేసిన మోసాలకు ఉపాధ్యాయులు తమ ఓటుతో బదులు చెప్పారన్నారు. కూటమి బలపరిచిన అభ్యర్థి ఓటమితో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత వ్యక్తం అయిందన్నారు.ఉపాధ్యాయ సంఘాలన్నీ కలిసిగట్టుగా తమ అభ్యర్థిగా ప్రకటించిన గాదె శ్రీనివాసులు నాయుడిని గెలిపించి కూటమి సర్కార్ పై ఆగ్రహాన్ని చాటుకున్నారని తెలిపారు. రాబోయే 2029 ఎన్నికల్లో చంద్రబాబు ప్రభుత్వానికి ప్రజలు తమ ఓటు తో బుద్ధి చెబుతారన్న విషయం ఎమ్మెల్సీ ఎన్నికలతో స్పష్టం అయిందని పేర్కొన్నారు.

## వేసవిలో ప్రజలకు తాగునీరు అందించేందుకు చర్యలు..

జిల్లా కలెక్టర్ ప్రశాంతి..
వీరంపాలెం, చంద్రేడు గ్రామాలలో కలక్టర్ పర్యటన..
శానిటేషన్, త్రాగునీరు సరఫరా వ్యవస్థను పరిశీలించిన కలెక్టర్..



**రాజమహేంద్రవరం, మార్చి 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** రామన్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని స్పష్టమైన త్రాగు నీరు ప్రజలకు అందించేలాగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. మంగళవారం రంగంపేట మండలం వీరం పాలెం, చంద్రేడు గ్రామాలలో ఎంపిడివో, ఇతర క్షేత్ర స్థాయి అధికారు లతో కలెక్టర్ పర్యటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ఇటీవల చంద్రేడు గ్రామంలో డయేరియా కేసు నమోదైందినీ, ఇందుకు శానిటేషన్ , స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా విధానం లో గ్రామ స్థాయి లో తీసుకున్న చర్యలను క్షేత్ర స్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించడం కోసం వచ్చినట్లు చెప్పారు. గ్రామంలో ప్రజలకూ త్రాగునీరు సరఫరా చేస్తున్న ఓ హెచ్ ఆర్ ట్యాంకి నిర్వహణా, క్లోరినేషన్ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు, శానిటేషన్ నిర్వహణ వ్యవస్థ ను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆశా వర్కర్లు అంగన్వాడి కార్యకర్తలు తరచుగా ఇండ్ల ను తరచుగా సందర్శించి ఆరోగ్య పరమైన అంశాలను గుర్తించి తగిన చికిత్స అందించాలన్నారు. వేసవి దృష్ట్యా రానున్న రోజుల్లో వేడి తీవ్రత దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవడం పై సూచనలు సలహాలు ఇవ్వాలని సూచించారు. వీరం పాలెం గ్రామం లో ఓ హెచ్ ఆర్ నిర్వహణా, గ్రామంలో శానిటేషన్ తీరును పరిశీలించారు. పంచాయతీ సిబ్బంది చెత్త సేకరణ పై డోర్ టూ డోర్ ప్రచారం చేయడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట ఎంపిడివో వివి సాయి బాబా, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రీజనల్ కో ఆర్డినేటర్ కన్నబాబును కలిసిన దుంపల రామారావు



**శ్రీకాకుళం ,ప్రజా జ్యోతి న్యూస్ :** వైకాపా జిల్లా పార్టీ కార్యాలయంలో ముఖ్యనేతలతో నిర్వహించిన సమావేశానికి హాజరైన ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ ,మాజీ మంత్రి కురసాల కన్నబాబు ను వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం కన్నబాబు దుంపల రామారావు ను ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాసు , విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాస రావు , వైకాపా రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట సత్యన్నారాయణ, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి,శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్మన్ పిరియ విజయ ,పొందూరు జెడ్పీటీసీ లోలుగు కాంతారావు , మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ పాల్గొన్నారు.

## బిజెపి బద్వేల్ పట్టణ శాఖ నూతన కమిటీ ఎన్నిక

**బద్వేల్, మార్చి 4 (ప్రజా జ్యోతి న్యూస్)**




బిజెపి బద్వేల్ పట్టణ శాఖ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. బద్వేల్ పట్టణ కమిటీ అధ్యక్షుడిగా ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్, ఉపాధ్యక్షులుగా మద్దిశెట్టి ప్రసాద్ రాయల్, బడబాగ్ని చంద్రశేఖర్ రాజు, పత్తిపాటి నరసింహులు, గజ్జల సుబ్రమణ్యం, ఉపాధ్యక్షురాల్లు గా కటారు కిరణ్ కుమారి, తుడుమెళ్ళ వీరలక్ష్మి,ప్రధాన కార్యదర్శులు కటారు రామయ్య,ముఖం శ్రీనివాస్ కుమార్ కార్యదర్శులు గా గుమ్మ వెంకటరమణ, సుంకర తిరుపతిరెడ్డి, సనమాల బాల చెన్నమ్మ, దాస రెడ్డి గారి సాయికుమార్, కోనేదన స్వర్ణలత, అతికారి సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో బద్వేల్ పట్టణ మాజీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, భాజపా సీనియర్ నాయకులు కుప్పాలా నరసింహులు, బాల చెన్నయ్య,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను రక్షిద్దాం -ఆడపిల్లలను చదివిద్దాం

– డాక్టర్ జె.వినయ్ కుమార్



అంగన్వాడి కార్యకర్తలు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఏ.ఎన్.ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**బద్వేల్, మార్చి 4 (ప్రజాజ్యోతిన్యూస్)** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం మెడికల్ ఆఫీసర్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆశ సమావేశము నిర్వహించారు. ఈ సమావేశం లో డాక్టర్ జె.వినయ్ కుమార్ మాట్లాడుతూ మార్చి 3 వ తేదీ నుండి మార్చి 8 తేదీ వరకు జరుగు అంతర్జాతీయ మహిళా వారోత్సవాల్లో మహిళలు ముఖ్యంగా ,స్త్రీలు మానసికంగా శారీరకంగా ఎటువంటి పోషకాహారము లోపాలు లేకుండా ఆరోగ్యం పైన శ్రద్ధ వహించాలని, అదేవిధంగా దేశంలోనూ రాష్ట్రంలోనూ బాలికల నిష్పత్తి తగ్గుతున్నందువలన రాష్ట్ర ప్రభుత్వము భారత ప్రభుత్వం బాలికల యొక్క ప్రోత్సాహకాలను గురించి ఆడపిల్లను-రక్షిద్దాం, ఆడపిల్లను చదివిద్దాం,బాల్య వివాహలను అరికట్టాలని,లింగ నిర్ధారణ జరగకుండా హాస్పిటల్ పై నిఘా ఉంచాలనిఆరోగ్యసిబ్బందికిసూచించారు. ఆడపిల్లలను ఎదగనిద్దాం- ఆడపిల్లలను చదివిద్దాం, బాల్య వివాహాలను అరికట్టాలనే నినాదంతో ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లె పరిధిలో ర్యాలీలు సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి. వెంగయ్య,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. చంద్రావతి,హెల్త్ సూపర్వైజర్ కె వెంకటమ్మ, అంగన్వాడి సూపర్వైజర్,

# మిగులు ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకుంటాం





– జిల్లా సరఫరాల అధికారి జి సూర్యప్రకాష్

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం పలు గ్రామాల్లో జిల్లా సరఫరాల అధికారి జి సూర్యప్రకాష్ మంగళవారం నాడు క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా మండలం కనిమెట్ట , కింతలి ,తోలాపి ,పెను బర్తి ,గోరింట , దళ్ళ వలస ,కోటిపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు చేసేందుకు మిగిలిఉన్న ధాన్యాన్ని పరిశీలించారు . ప్రతీ ఒక్క గ్రామంలో మిగులు ఉన్న ధాన్యం కుప్పలు , నూర్చిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. త్వరలోనే మిగులు ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి బి బాబ్జీ మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలో 8 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. వీటితోపాటు ఎక్కడికక్కడే ధాన్యం కుప్పలు ఉన్నాయని మిగులు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఉన్నత అధికారులకు నివేదించడంతో క్షేత్ర స్థాయిలో నేడు పరిశీలన చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటికి ఘన విజయం..

**ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆలపాటి గెలుపు కోసం పనిచేసినందుకు సంతోషం వ్యక్తం చేసిన..**

**మాజీ ఎంపీటీసీ నాగభూషణ కుమారి..**



**బాపట్ల, మార్చి 4 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం సాధించారు. ఒట్ల లెక్కింపు ముగిసేసరికి ఆలపాటి రాజాకి 82 వేల 320 ఓట్ల మెజార్టీ వచ్చింది. మొత్తం 9 రౌండ్లలో లక్షా 45 వేల 57 ఓట్లు ఆలపాటి రాజా సాధించారు. పీడీఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావు 62 వేల 737 ఓట్లు సాధించారు. బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ ప్రెసిడెంట్ ముక్కామల శివ, కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి పనిచేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకున్నామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ ఎంపీటీసీ నాగభూషణ కుమారి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీగా అత్యధిక మెజారిటీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి ఇచ్చిన, పట్టభద్రులకు నాతోపాటు కలిసి పనిచేసిన తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని నాగభూషణ కుమారి తెలియజేశారు ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపుకు పనిచేసే అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# గోదావరిలో పడవ బోల్తా ఇరువురు మృతి..




**రాజమహేంద్రవరం, మార్చి 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి గోదావరి నదిలో పడవ బోల్తా పడి ఇరువురి మృతి చెందారు. 12 మంది ప్రయాణి కులతో నాటు పడవ బ్రిడ్జి లంకకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించినట్లుగా తెలిసింది. అదుపుతప్పిన పడవ లోకి నీరు చేరి పడవ, నీటలో మునిగినట్లు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో అన్నవరం, రాజు అనే ఇరువురు వ్యక్తులు మృతి చెందినట్లుగా తెలిసింది. మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గోదావరిలో నాటు పడవపై చిన్నచిన్న లంకలోకి యువత వెళు తూ ఉంటారు. వీరు మందు పార్టీల కోసం నాటు పడవలను ఆశ్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఎక్కువగా రాత్రి వేళల్లో యువత లంకలు లోకి వెళుతూ ఉంటారు. నాటు పడవలపై గోదావరిలో ప్రయాణం అంతా సురక్షితం కాదని తెలిసినప్పటికీ వాటిపైనే జలవిహారం చేస్తూ ఉంటారు. ఈ విషయంలో అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గత రాత్రి కూడా లంకకు 12 మంది ప్రయాణికులు నాటు పడవ లో వెళ్లి, తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇరువురి మృతిచెందగా పదిమంది ఈదుకుంటూ ఒడ్డుకు చేరినట్టుగా తెలిసింది. మృతి చెందిన వారు రాజమండ్రి ప్రాంతానికి చెందిన వారుగా గుర్తించారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకం ఉంచిన పట్టభద్రులు : ఎమ్మెల్యే బోలిశెట్టి శ్రీనివాస్.

**ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖరం, గెలుపు రాష్ట్ర అభివృద్ధికి నాంది.**

**యువత నిరుద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటుంది.**



**తాడేపల్లిగూడెం మార్చి 4 ప్రజాజ్యోతి న్యూస్ :** ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ఘన విజయం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. భారీ ఆధిక్యంతో వీరి గెలుపు భవిష్యత్తు అభివృద్ధికి నాందిగా నిలుస్తుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల కాలంలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అమలు చేస్తూ ప్రజల్లో ప్రభుత్వం పట్ల సానుకూలత ఏర్పడిందని చెప్పడానికి వీరి విజయం మరోసారి నిరూపించినట్లు చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్ర అభివృద్ధికి ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖరం, మరింత కృషి చేస్తారనడంలో సందేహం లేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లపై నమ్మకం ఉంచి కూటమి ప్రభుత్వం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓటు వేసిన పట్టభద్రులకు బొలిశెట్టి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా యువత, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని అన్నారు. త్వరలోనే మెగా డీఎస్సీ ద్వార ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కి ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుందని గుర్తు చేశారు.ఎమ్మెల్సీలుగా గెలుపొందిన పేరాబత్తుల రాజశేఖరం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

## మాజీ మంత్రి కన్నబాబును కలిసిన కోట గోవింద రావు





**శ్రీకాకుళం , ప్రజా జ్యోతి న్యూస్ :** వైకాపా జిల్లా పార్టీ కార్యాలయంలో ముఖ్యనేతలతో నిర్వహించిన సమావేశానికి హాజరైన ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ ,మాజీ మంత్రి కురసాల కన్నబాబు ను సభా ప్రాంగణం వద్ద వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం కన్నబాబు గోవింద రావు ను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు సమస్యలను ఆయన దృష్టికి గోవింద రావు తీసుకువెళ్ళారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి సీదిరి అప్పల రాజు , రెడ్డి శాంతి , జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ ,కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు, రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట సత్యన్నారాయణ,పేరాడ తిలక్ , విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాస రావు , మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ , పొందూరు మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ , పలువురు నాయకులు పాల్గొన్నారు.

## శ్రీమద్ది స్వామి కి విశేష పూజలు..

**మంగళవారం సందర్భంగా దేవస్థానానికి పోటెత్తిన భక్తులు..**

**స్వామి వారి ఒక్కరోజు ఆదాయం 1,26,237 రూపాయలు..**



**జంగారెడ్డిగూడెం, మార్చి 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో తెల్ల మద్ది చెట్టు తొర్రలో స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో తెల్లవారుఝామున ఆలయ అర్చకులు స్వామివారికి ప్రభాతసేవ, నిత్యార్చన పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు తమలపాకులతో విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రీతికరమైన మంగళవారం కావడంతో దర్శనాలకు అధిక సంఖ్యలో భక్తులు బారులుదీరి దర్శించుకొన్నారు. భక్తుల హనుమద్ నామస్మరణతో ఆలయం మార్మోగింది. భక్తులు శ్రీస్వామి వారి ఆలయం చుట్టూ 108 ప్రదక్షణలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. మద్యాహ్నం వరకు దేవస్థానానికి వివిధ సేవల రూపేణ 1,26,237 రూపాయిలు సమకూరుంది సుమారు 1400 మంది భక్తులకు స్వామివారి నిత్యాన్నదాన సత్రం లో అన్నప్రసాద వితరణ చేశారు. శ్రీ స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి. చందన తెలిపారు.

# ఆత్మ రక్షణ పై మహిళలకు అవగాహన సదస్సు

ఆత్మరక్షనే మహిళలకు బలమైన మార్గం
– బద్వేల్ అర్బన్ సీఐ రాజగోపాల్



**బద్వేల్, మార్చి 4 (ప్రజాజ్యోతిన్యూస్)** మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను, దాడులను అరికట్టడానికి ఆత్మరక్షణ బలమైన మార్గమని బద్వేల్ అర్బన్ సి.ఐ. రాజగోపాల్ పేర్కొన్నారు. మంగళవారం రాచపూడి నాగభూషణం డిగ్రీ,పీజీ కళాశాలలో జరిగిన ఆత్మరక్షణ పై మహిళలలో అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు పని చేసే చోట ఎదురవుతున్న సమస్య లను ప్రతిఘటించాలని ఆయన తెలిపారు. అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలు సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్త వహించాలన్నారు. సోషల్ మీడియా వేదికగా చేసుకొని ఎంతోమంది మహిళలను చాలా రకాలుగా మోసం చేస్తున్నారని, ఈ విషయాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండటమే కాకుండా చట్టపరంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు .మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి, తీసుకోవలసిన చర్యలు, మహిళల్ని రక్షించడంలో పురుషుల బాధ్యత, ప్రస్తుత సమాజంలో మహిళల బాధ్యత వంటి విషయాల పైన విద్యార్థినులు నికిత షరూన్, సుజాత, అపర్ణ, సాయిని, నిహారిక, గ్రీష్మ, రిహానాభాను మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాచపూడి నాగభూషణం విద్యా సంస్థల పరిపాలన అధికారి రాచపూడి సాయికృష్ణ, ప్రిన్సిపల్ సత్యనారాయణ , డాక్టర్ అశోక్, బాల ఓబులేష్, కబీర్, అధ్యాపకులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# పంట కాలువలో చెత్తను యుద్ధ ప్రాతిపదిక తొలగించాలి..

కలెక్టర్ వెంకట మురళి..
కాల్వలోచెత్త పేరుకుపోయిన దృశ్యం చూసి కలెక్టర్ ఆగ్రహం..





**బాపట్ల, మార్చి 4 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** పంట కాల్వలో వేసిన చెత్తను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని పంచాయతీశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. పిట్టలవానిపాలెం మండలం చందోలు వద్ద మేజర్ కాల్వను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు.పంట కాల్వను పూడ్చేలా చెత్తను వేస్తున్నారని పంచాయతీ అధికారులను కలెక్టర్ మందలించారు. పర్యావరణం దెబ్బ తీసేలా వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. దిగువ ప్రాంతంలో పదివేల ఎకరాలకు సాగునీరు వెళ్లాల్సి ఉండగా చెత్త వేయడంతో కాల్వ పూడిపోతుందన్నారు. తద్వారా పర్యావరణం దెబ్బతింటుందని, ప్రజలకు నష్టం వాటిల్లుతుంటే పట్టించుకోరా అంటూ నిలదీశారు. డంపింగ్ యార్డ్ కోసం కేటాయించిన స్థలంలో చెత్త వేయనివ్వడం లేదని, కొందరు కోర్టులో కేసు వేశారని పంచాయతీ సెక్రెటరీ, ఉప తహసిల్దార్ లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. డంపింగ్ యార్డ్ స్థలం లేక రహదారి పక్కనే ఉన్న కాల్వలో వేయాల్సి వచ్చిందని కలెక్టర్ కి తెలిపారు. సమీపంలోని స్మశాన స్థలం, మిగిలిన కాళీ స్థలాలపై కలెక్టర్ ఆరా తీశారు. యుద్ధ ప్రాతిపదికన చెత్త తొలగించాలని పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తక్షణమే భూమి సర్వే చేసి 50 సెంట్లు భూమిని ఎస్ డబ్ల్యూ పి సి కి కేటాయించాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించడం లేదని, పంచాయతీ అధికారుల పర్యవేక్షణ కొరబడిందన్నారు. నూతనంగా కేటాయించే స్థలంలో చెత్త సంపద కేంద్ర ఏర్పాటు చేయాలన్నారు. ఇకనుంచి చెత్త బయట కనపడరాదని హెచ్చరించారు. పంట కాల్వలను ఆక్రమిస్తూ చెత్త వేయడంపై జలవనరుల కాల్వల అధికారులను ప్రశ్నించారు. పర్యావరణం దెబ్బతింటుంటే చూస్తూ ఊరుకుంటారా అంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్వలో చెత్త వేయరాదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి నిధులు, పనుల మంజూరుపై అధికారికంగా ఉత్తర్వుల రాగానే కాల్వలో గుర్రపు డెక్క వెంటనే తొలగించాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జల వనరుల కాల్వల పర్యవేక్షణ ఈఇ మురళి కృష్ణ, ఆర్డీవో పి గ్లోరియా, ఆర్ అండ్ బి డిఈ అరుణ కుమారి, తదితరులు పాల్గొన్నారు

# నిబంధనలు తప్పనిసరి..
# 48 గంటల్లో నివేదిక కోరిన కలెక్టర్..



**రాజమహేంద్రవరం, మార్చి 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** జిల్లా పరిధిలో చేపల వేట ద్వారా జీవనో ధారం తో పాటు, పర్యటక అభివృద్ధి పరంగా బోటింగ్, నది విహారం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కలక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. అయితే వీటికి సంబంధించిన నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని కలక్టర్ స్పష్టం చేసారు.మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, నది జీవనం పై జీవనభృతి ఉన్న వారికి జీవనోపాధికి ఎటువంటి ఆటంకం లేకుండా, అదే సమయంలో దేనికోసం ఆయా బోటు లకు అనుమతులు ఇచ్చామో వాటిని ఉల్లంఘించకుండా ప్రామాణిక కార్య చరణ రూపొందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. బోటు ప్రమాదాలలో, నదీ స్నానల సందర్భంలో మరణాలు సంభవించడం దురదృష్టకరమన్నారు. ఇటువంటి ఘటనలను జరగకుండా తగిన నియంత్రణ చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రమాదం జరిగిన సందర్భం సమన్వయ శాఖలు నివేదిక, భవిష్యత్తు లో ఇచ్చే అనుమతులు,అమలు చెయ్యవలసిన విధి విధానాలు పై సమగ్ర నివేదిక అంద చెయ్యాలని కలెక్టర్ ఆదేశించారు. విహారం , చేపలు వేట, సరుకు రవాణా తదితర అవసరాల కోసం నౌకల నమోదు చేసుకున్న వాటికే వినియోగించేలా విజిలెన్స్ ఉండాలని పేర్కొన్నారు. కంట్రోల్ రూమ్‌ల ఎర్పాటు, ప్రమాద హెచ్చరికలు సూచికలు ఏర్పాటు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పర్యవేక్షణ , నిబంధనల విధి విధానాలు అమలు లో భాగంగా కంట్రోల్ రూమ్‌ల సిబ్బంది ఎర్పాటు , కంట్రోల్ రూమ్ సిబ్బంది బాధ్యతలు , సిబ్బందికి సామర్థ్య వాటిపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. నౌకల, పడవుల , బోట్స్ నదిలలోనికి వెళ్ళే సందర్భంలో అనుమతులు , ఆన్‌బోర్డ్ కార్యకలాపాల కోసం , జల మార్గాల పెట్రోలింగ్ వ్యవస్థ పై సంబంధిత శాఖలు అప్రమత్తంగా వ్యవహరిస్తూ, ఆయా శాఖల నిర్దేశిత మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని కోరారు. తగిన లైఫ్ జాకెట్లు, రక్షణ లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ పడవలు నడపడానికి అనుమతులు ఇవ్వకూడదని,వాటికీ తగిన గుర్తింపు సంఖ్య లైసెన్స్ ఇవ్వాలని, వాటిని ప్రదర్శించాలన్నారు. డిజాస్టర్ రెస్పాన్స్ కోసం శిక్షణ మరియు సామర్థ్యం పెంపుదల, ప్రమాదంపై ప్రతిస్పందన వ్యవస్థ సమర్ధవంతమైన పనితీరు చూపడం ముఖ్యం అన్నారు.పై అంశలపై ఆయా శాఖల అధికారులు సమగ్ర నివేదిక 48 గంటల్లో అందచేయాలని కలక్టర్ ఆదేశించారు. సమావేశంలో టూరిజం ఇన్చార్జి ప్రాంతీయ సంచాలకులు సి హెచ్ పవన్ కుమార్, జిల్లా టూరిజం అధికారి పి .వెంకటాచలం, జిల్లా ఇరిగేషన్ అధికారి గోపి నాథ్ , జిల్లా మత్స్య శాఖ అధికారి వి కృష్ణారావు, టూరిజం సహయ మేనేజర్ గంగా రాజు, ఫైర్, పోలిస్, విపత్తుల నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా..
## పోలీసుల ఆధ్వర్యంలో వక్తృత్వపు పోటీలు..



**జిల్లా వ్యాప్తంగా ఏలూరు, మార్చి 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పోలీసులు ఏలూరు జిల్లా వ్యాప్తంగా వకృత్వపు పోటీలు నిర్వహించారు.ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఆదేశాల మేరకు ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు ఆధ్వర్యంలో జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యాక్రత పోటీలను నిర్వహించారు.వ్యాక్రత పోటీలు మహిళల సాధికారత, సమానత్వం, హక్కులు మరియు మహిళా భద్రత వంటి అంశాలపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించారు.జిల్లాలోని విద్యా సంస్థలు, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళా సమాఖ్యలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.వివిధ వర్గాలకు చెందిన మహిళలు, విద్యార్థులు, యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ, మహిళల హక్కుల పరిరక్షణ, భద్రతపై పోలీసులు నిరంతరం కృషి చేస్తారని పేర్కొన్నారు.ఇలాంటి పోటీలు మహిళలలో నైతిక ధైర్యాన్ని, సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ ఆధికారులు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు, మహిళా పోలీస్ లు పాల్గొన్నారు.

## శ్రీ భగళాముఖి అమ్మవారిని దర్శించుకున్న కలెక్టర్..



**బాపట్ల, మార్చి 4 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** పిట్టలవానిపాలెం మండలం చందోలులోని శ్రీ భగళాముఖి అమ్మవారి దేవస్థానంలోని భగళాముఖి అమ్మ వారిని జిల్లా కలెక్టర్ జై వెంకట మురళి మంగళవారం దర్శించుకున్నారు. ప్రాచుర్యం పొందిన దేవస్థానం కావడంతో కలెక్టర్ అక్కడికి చేరుకున్నారు. శ్రీ భగళాముఖి అమ్మవారి దేవస్థానంలో భగళాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఆర్డీవో పి గ్లోరియా, ఆర్ అండ్ బి డిఈ అరుణ కుమారి, తదితరులు ఉన్నారు

## ఉమ్మడి గుంటూరు జిల్లా
## బాలికలు, బాలురు కబడ్డీ జట్టు ఎంపిక..





**బాపట్ల, మార్చి 4 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ఉమ్మడి గుంటూరు జిల్లా బాలికలు మరియు బాలుర కబడ్డీ జట్టు ఎంపిక బాపట్ల మున్సిపల్ హై స్కూల్ లో జరిగింది. కబడ్డీ సబ్ జూనియర్ బాలురు మరియు బాలికల జట్టు మంగళవారం ఎంపిక చేశారు. ఎంపికైన జట్లు ఈనెల 14,15,16 తేదీలలో కడప జిల్లాలో జరగనున్న అంతర జిల్లాల కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని గుంటూరు జిల్లా (కబడ్డీ ) సెక్రెటరీ మంతెన సుబ్బరాజు తెలిపారు. బాలికల జట్టు,జె.ప్రవల్లిక, సారిక, కీర్తి, హాసిని, సలోమి, ఆసిఫా, అమూల్య, శ్రావ్య (నరసాయపాలెం) కీర్తన,(పేరలి ) అంజలి,భార్గవి (నిజాం పట్నం ) మౌనిక, దుర్గ, యామిని (ఎంపీపాలెం ) బాలుర జట్టు,ఎస్. హేమంత్, జ. మహిమ రాజు, ఎస్.కె జుబెల్, కె.మణికంఠ రెడ్డి, శ్రీనివాసులు, ప్రభు, ప్రశాంత్ (మునిసిపల్ హై స్కూల్ బాపట్ల ) సాయి పోల్ రెడ్డి (పేరళి ) ప్రేమ్చుంద్, మణి (ద్రాక్షపల్లి ) కార్యక్రమంలో పీడీలు, కత్తి శ్రీనివాసరావు, ఎన్.కుటుంబరావు, పి. శైలజ డీఏస్సీ కోచ్, లక్ష్మీ తిరుపతమ్మ (పి.ఈ.టి ) ఎం.సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేస్తాం

బద్వేల్ తాహసిల్దార్ . ఉదయభాస్కర్ రాజు

**బద్వేల్ మార్చి 4 (ప్రజాజ్యోతిన్యూస్)** గత కొంతకాలంగా బద్వేల్ మండలం సి కొత్తపల్లి గ్రామ పొలంలో నివసిస్తున్న నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని మౌలిక సౌకర్యాలు కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 12 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలను బద్వేల్ ఆర్ డి ఓ గారి ఆదేశాల మేరకు తాహసిల్దార్ ఉదయభాస్కర్ రాజుగారు దీక్షా శిబిరాన్ని సందర్శించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇక్కడే ఇంటి పట్టా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ భూమి సరిపోకపోతే ఈ చుట్టూ ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోనైనా మీకు ఇంటి పట్టాలు ఇస్తామని పక్కా భవనాల కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతామని ఆయన తెలిపారు. మంగళవారం సి కొత్తపల్లి పొలంలో పేదలు చేస్తున్న దీక్షల శిబిరాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర గారు సందర్శించి మనము చేస్తున్నటువంటి పోరాటానికి రెవిన్యూ అధికారులు స్పందించడం అభినందనీయ విషయమని అయితే రాబోవు రోజులలో మన యొక్క సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు పోరాట మార్గాన్ని అనుసరించి ముందుకు పోవాలన్నారు. పేదల పక్షాన నిలబడి న్యాయం చేస్తామని నిర్దిష్ట హామీ ఇచ్చినటువంటి బద్వేల్ ఆర్డిఓ ఎమ్మార్వోలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్. బద్వేల్ పట్టణ కార్యదర్శి బాలు. రూరల్ కార్యదర్శి ఇమ్మానియేల్. జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ. వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరునాగరాజు. కమిటీ సభ్యులు రామ సుబ్బారెడ్డి. నరసయ్య. రవి. సుధాకర్. మల్లేష్ నవీన్.తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం కోసమే వైకాపా





**ఏడాదికి ముందే కూటమి పాలనపై వ్యతిరేకత**

**ఉత్తరాంధ్ర లో కూటమి పతనం మొదలు**

**వైకాపా రీజనల్ కో ఆర్డినేటర్,మాజీ మంత్రి కురసాల కన్నబాబు**

**శ్రీకాకుళం , ప్రజా జ్యోతి న్యూస్ :** అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే వైకాపా పార్టీ ధ్యేయమని వైకాపా రీజనల్ కో ఆర్డినేటర్,మాజీ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా పెద్దపాడు వైకాపా పార్టీ కార్యాలయంలో మంగళవారం నాడు విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి హయంలో రాష్ట్రంలో కక్ష పూరిత ,అరాచక,విధ్వంసకర పాలన కొనసాగుతోందన్నారు. ఏడాది లోపే కూటమి పాలనపై ప్రజల్లో పూర్తిస్థాయి అసంతృప్తి నెలకొందన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి మద్దతు పలికిన అభ్యర్థి ఓటమికి ప్రజా వ్యతిరేకతే కారణమన్నారు. గత ఐదేళ్లలో ఎన్నికల మేనిఫెస్టో ను సర్వమత గ్రంథాలుగా భావించిన వైకాపా పార్టీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని నేరవేర్చారన్నారు. కానీ బూటకపు హామీలతో అధికారం చేపట్టిన కూటమి సర్కార్ హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిందని విమర్శించారు. ఇటీవల జరిగిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఫలితాలు టీడీపి ఓటమి ఆ పార్టీ నేతలకు చెంప పెట్టు వంటిందన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు రాబోయే 2029 ఎన్నికల్లో వైకాపా విజయానికి సంకేతాలన్నారు. జిల్లాలో వైసిపి పార్టీ కి సమర్థవంతమైన నాయకులు , కార్యకర్తలు ఉన్నారని ,అందరూ సమన్వయంగా కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాసు , విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాస రావు , శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్మన్ పిరియ విజయ , మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు , పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి , పేరాడ తిలక్ , వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు,ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ , రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట సత్యన్నారాయణ, మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ , వైకాపా జిల్లా అధికార ప్రతినిధులు కోట గోవింద రావు, చింతాడ సత్యప్రసాద్ , పొందూరు నేతలు జెడ్పీటీసీ లోలుగు కాంతారావు ,మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు , ఎ.ఎం.సి.మాజీ చైర్మన్ బాడాన సునీల్ , బాడాన కృష్ణ , వైకాపా నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

## హ్యాట్రిక్ విజయం సాధించిన గాదె శ్రీనివాసుల నాయుడు విజయోత్సవ సభ





**పాతపట్నం మార్చి 04 ప్రజా జ్యోతి న్యూస్.** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన గాదే శ్రీనివాసుల నాయుడు విజయోత్సవ కార్యక్రమం మంగళవారం నాడు పాతపట్నం మండలంలో మండల అధ్యక్షులు భీమ్సేన్ పండ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ గెలుపులో గత మూడు నెలలుగా అలుపెరగని కృషి చేసిన మండల గౌరవ అధ్యక్షులు మధు, రాష్ట్ర కార్యదర్శి అమర జనార్ధనరావు, మండల శాఖ ప్రధాన కార్యదర్శి బి మిన్నారావు,ఆపస్ రాష్ట్ర కార్యదర్శి దువ్వారి చలపతిరావు, నాయుడు కి మద్దతు పలికిన అన్ని మిత్ర సంఘాల కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడమైనది. కార్యక్రమంలో మెలియాపుట్టి, హిరమండలం, పాతపట్నం పిఆర్టియు, మిత్ర సంఘ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడమైనది. ఈ కార్యక్రమానికి ఇంత పెద్ద సంఖ్యలో హాజరైన కార్యకర్తలందరికీ పేరుపేరునా అభినందనలు తెలియజేయడమైనది



## అసెంబ్లీలో బడ్జెట్ పై మాట్లాడిన శాసనసభ్యులు ఎంజీఆర్..

**పాతపట్నం మార్చి 04 ప్రజా జ్యోతి న్యూస్** 2025- 26 బడ్జెట్ 3,22,355 కోట్లతో ప్రవేశపెట్టడం చాలా హర్షణీయం.గత ప్రభుత్వ పాలన వైఫల్యం వలన అన్ని వ్యవస్థలు నిర్వీర్యమై,అప్పుల భారంతో రాష్ట్రం 19 47 వలె ఆర్థిక మరియు సామాజిక పరిస్థితుల్లోకి వెళ్లిపోయింది ఇలాంటి పరిస్థితుల్లో స్వర్ణాంధ్ర 2047వైపు పది సూత్రాలతో ముందుకు సాగిపోవాలంటే ఎంతో శ్రమ, నైపుణ్యం ,ఓర్పుతో ముందుకు పోవాలి.ప్రస్తుతబడ్జెటో ,,విద్య(3,185కోట్ల), వైద్యం(2,506కోట్లు),వ్యవసాయానికి(19,264కోట్లు) పెద్దపీట వేయడం చాలా హర్షనీయమని ప్రతి కుటుంబానికి 25 లక్షల వరకు ఆరోగ్య భీమా కల్పించడం సర్వత్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని గత ప్రభుత్వ దాష్టీకానికి కష్ట,నష్టాలకు గురైన బీసీల సంక్షేమానికి భారీ నిధులు (47,456కోట్లు)కేటాయించడం ప్రభుత్వానికి బీసీలు పట్ల ఉన్న చిత్తశుద్ధికి అద్దం పడుతుందని గత ప్రభుత్వం బడ్జెట్ అనే అంకెల గారిడి వలన గత ఐదు సంవత్సరాలు ప్రజలు ఏమి కోల్పోయారు అర్థం చేసుకున్నారు, కాబట్టే చంద్రబాబు సారథ్యం లో కూటమి ప్రభుత్వానికి ఘన విజయం అందించారని కాబట్టే ప్రజల శ్రేయస్సు దృష్ట్యా అన్ని సామాజిక వర్గాల అభివృద్దే ధ్యేయంగా,సంక్షేమానికి సూపర్ సిక్స్ పథకాలని నెరవేరుస్తూముందుకు వెళుతున్న ఈ బడ్జెట్ ని ప్రజలు స్వాగతిస్తున్నారని మామిడి గోవిందరావు అసెంబ్లీ సమావేశంలో మాట్లాడారు.



# ఎమ్మెల్సీగా ఆలపాటి భారీ విజయం..

**ఎమ్మెల్సీగా భారీ మెజారిటీ సాధించిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి శుభాకాంక్షలు తెలిపిన..**

**.ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు..**

**బాపట్ల జిల్లా మార్చి 4 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** నూతన కృష్ణ – గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ భారీ మెజారిటీతో విజయం సాధించి ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గం నుండి ఎన్డీఏ అభ్యర్థికి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన ప్రతి ఒక్క పట్టభద్రునికి కృతజ్ఞతలు తెలిపారు ఈ ఘన విజయంతో ఇక ముందు జరగబోయే ఏ ఎన్నికలోనైనా కూటమి అభ్యర్థుల విజయం సాధిస్తారని చెప్పారు రాష్ట్ర ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుని ప్రతి నియోజకవర్గానికి రాష్ట్రంలో అవసరమైన నిధులను సమకూరుస్తూ అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి పదంలో నడిపిస్తున్న రథసారథి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కె సాధ్యమని తెలిపారు కానిది ఏదీ లేదని నిన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలే ఉమ్మడి కృష్ణ-గుంటూరు ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి కృషిచేసిన తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలకు మద్దతుగా నిలిచిన పట్టభద్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు ఈ సందర్భంగా తెలియజేశారు



## గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం

## లసర్పంచ్ గెడ్డం భారతి భాస్కరరావు.



**వీరవాసరం మార్చి 4 ప్రజాజ్యోతి న్యూస్ :** గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తామని రాయకుదురు గ్రామ సర్పంచ్ గెడ్డం భారతి భాస్కరరావు అన్నారు. సోమవారం సర్పంచ్ గెడ్డం భారతి భాస్కరరావు ప్రజా జ్యోతి విలేకరులతో పలు విషయాలను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడమే తమకు ముఖ్యమని రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న ఆ పార్టీకి సహకరిస్తూనే గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించుకుంటామని అన్నారు. రానున్న వేసవికాలంలో గ్రామ ప్రజలకు నీతి ఎద్దడి లేకుండా చెరువును శుభ్రం చేయించి త్రాగునీరు గ్రామ ప్రజలకు అందించాలనే కృతనిత్యంతో ముందుకు వెళుతున్నామని తెలిపారు.అలాగే గ్రామంలో సిసి రోడ్లు, అవసరమైన చోట్ల డ్రైన్లు కూడా నిర్మించడానికి ఆలోచన చేస్తున్నామని అన్నారు. గ్రామంలో తడి చెత్త పొడి చెత్త గురించి ఇప్పటికే ప్రజలకు అవగాహన కల్పించామని దానికి గ్రామ ప్రజలు కూడా సహకరించి పంచాయతీ సిబ్బంది గ్రీన్ వెహికల్స్ తో తమ ఇండ్లకు వచ్చినప్పుడు తడి చెత్తను వేరు చెత్తను వేరువేరుగా వేసి చెత్త నుండి సంపద సృష్టించడానికి గ్రామ ప్రజలు సహకారం అందించాలని ఆమె ప్రజలను కోరారు. అలాగే ప్లాస్టిక్ కవర్లను నిర్మూలించడానికి ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి గ్రామ ప్రజలకు వ్యాపారులకు ఒక ప్రణాళిక ప్రకారం అవగాహన కల్పించి ప్లాస్టిక్ రహిత గ్రామంగా రాయకుదురు గ్రామాన్ని నిలుపుతామని అన్నారు. సెక్రటరీ ఎన్ వి కె సూర్యనారాయణ కూడా ప్రతి పనికి సహకరిస్తూ గ్రామాభివృద్ధికి తోడ్పడటం మంచి శుభ పరిణామం అన్నారు.

## చెత్త నుండి సంపద సృష్టిస్తాం

## పంచాయతీ కార్యదర్శి కానూరి రాజేష్ కుమార్.



**పాలకొల్లు మార్చి 4 ప్రజాజ్యోతి న్యూస్ :** చెత్త నుండి సంపద సృష్టిస్తామని దానికి తగ్గట్టుగా గ్రామ ప్రజలు పంచాయతీ వారికి సహకరించాలని గ్రామ కార్యదర్శి కానూరి రాజేష్ కుమార్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రాజేష్, మంగళవారం ప్రజాజ్యోతి విలేకరులతో ప్రత్యేకంగా మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని, దానిలో భాగంగా తడి చెత్తను పొడి చెత్తను ఇంటి వద్దకు గ్రీన్ వెహికల్స్ వచ్చినప్పుడు వేరువేరుగా వేసేలా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా గ్రామంలో ప్లాస్టిక్ కవర్లను ఎవరు వినియోగించవద్దని ఇప్పటికే ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలు రోగాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు శానిటేషన్ చేస్తున్నామని తెలియజేశారు.గ్రామ సర్పంచ్ చొప్పల రజని కూడా గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో రాజీ లేకుండా కష్టపడి పని చేస్తారని కాబట్టి గ్రామ ప్రజలు కూడా పంచాయతీ వారికి పూర్తి స్థాయిలో సహకరించి చెత్త నుండి సంపద సృష్టించడానికి, ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్చడానికి సహాయ పడాలని పంచాయితీ కార్యదర్శి రాజేష్ తెలియజేశారు.కాగా గ్రామస్తులు కూడా మునుపటి కంటే పంచాయతీ కార్యదర్శిగా రాజేష్, భాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి గ్రామంలో త్రాగునీరు సమస్య లేకుండా చేయడంతో పాటు, డ్రైన్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించడం, వీధిలైట్లు వెలిగేలా చేయటం, పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించడం వంటివి చేయడంతో గ్రామంలో ఎటువంటి సమస్యలు లేవని గ్రామ ప్రజలు పలువురు తెలియజేశారు.

## రిక్షా కాలనీ లో పర్యటించిన

## మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ మార్చి 4 (ప్రజా జ్యోతి న్యూస్)** పురపాలక సంఘం పరిధిలోని రిక్షా కాలనీలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పైన ఫోటోలో చూపిన విధంగా చిన్న చిన్న రేకుల షెడ్ లకు ఇంటి పన్నులు వేయించుకొని వేరే చోట నివాసం వుండి పన్ను బకాయిలు చెల్లించకుండా అధిక మొత్తంలో బకాయిలు పెండింగ్లో ఉన్నాయని కమిషనర్ తెలిపారు. సుందరయ్య కాలనీ, ఐలమ్మ కాలనీ, మడకలవారిపల్లి. మహమ్మద్ కాలనీ ఇలా మొత్తం కలిపి 1800 రూముల వరకు ఉన్నాయన్నారు. అటువంటి వారందరి ఇంటికి మునిసిపల్ రెవిన్యూ సిబ్బంది నోటీసులు అంటించడం జరిగిందన్నారు. కావునా అటువంటి వారందరూ కూడా తక్షణమే మీ సచివాలయంలో గానీ, పురపాలక కార్యాలయం లో గానీ సంప్రదించి పన్ను బకాయిలు చెల్లించాలన్నారు. అట్లు చెల్లించని యెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బొమ్మికలో జరిగిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న సహాయ సంచాలకులు.



**పాతపట్నం మార్చి 04, ప్రజా జ్యోతి న్యూస్.** ప్రాణాంతకమైన వ్యాధుల నుండి వ్యాధి నిరోధక టీకాల ద్వారా పశువులన్నిటిని కాపాడుకోవాలని పాతపట్నం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు పిలుపునిచ్చారు. మండలంలో బొమ్మిక గ్రామంలో జరుగుతున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 13,200 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడానికి లక్ష్యంగా నిర్దేశించినట్లు చెప్పారు. నాలుగు మాసాల వయసు దాటిన పశువులన్నిటికీ ఈ టీకాలు వేస్తున్నట్లు చెప్పారు. నాలుగు నుండి ఆరు మాసాల వయసుగల దూడలకు మొదటిసారి వ్యాక్సిన్ వే సి ఒక నెల తర్వాత మళ్లీ బూ స్టర్ డోసు వేయనున్నట్లు చెప్పారు. మండలంలో నాలుగు బృందాలు ఈ టీకాల కార్యక్రమాన్ని చేస్తున్నట్లు చెప్పారు. ఈ గాలికుంటు వ్యాధి నివారణ టీకా లను పశు పోషకులు అందరూ వినియోగించుకోవాలని సహాయ సంచాలకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పెదలోగిడి పశువైద్యాధికారిని డాక్టర్ కే. మౌనిక ,సిబ్బంది నిరంజన్ మోహన్, ఉత్తమరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు..



**ుపరీక్షా కేంద్రాలను సందర్శించిన అడిషనల్ ఎస్పీ..**

**బాపట్ల జిల్లా మార్చి 4( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను మంగళవారం బాపట్ల అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ స్వయంగా తనిఖీ చేసి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. బాపట్ల జిల్లా చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో పిట్టలవానిపాలెం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఖాజీపాలెంలోని డాక్టర్ డి.ఎస్. రాజు జూనియర్ కళాశాలలను సందర్శించారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్ష కేంద్రాలలో ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగే విధంగా అధికారులు పటిష్ట మైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షలు రాసేందుకు వచ్చే విద్యార్థులు పరీక్షా కేంద్రాలలో విధులు నిర్వహించడానికి వచ్చే సిబ్బందిని తప్ప ఇతరులను అనుమతించ వద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. ఎవరైనా పరీక్షా కేంద్రాల వద్ద అనుమనాస్పదంగా సంచరిస్తూ వుంటే వెంటనే వారిని విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కళాశాలల చుట్టుపక్కల ప్రాంతాలలో తరచూ తనిఖీ చేస్తూ ఉండాలని అధికారులకు సూచించారు. పరీక్ష ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు తగిన ముందస్తు భద్రత చర్యలు తీసుకున్నామన్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తున్నామన్నారు. ఏ విధమైన మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నామని చెప్పారు పరీక్షలు ప్రారంభమైనప్పటి నుండి ముగిసేంత వరకు పరీక్ష కేంద్రాల దగ్గరలో ఉన్న ఇంటర్నెట్ సెంటర్లను, జిరాక్స్ దుకాణాలను తెరవరాదని నిర్వహుకలకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ తో పాటు చందోలు ఎస్సై ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై ప్రత్యేక ఫోకస్



**హుస్నాబాద్ :** మండలాల్లో వ్యక్తిగత సమస్యలు గ్రామాల సమస్యల పై తక్షణ పరిష్కారానికి చొరవ సమస్యల పరిష్కారానికి క్యాంప్ ఆఫీస్ వేదికగా రోజంతా వినతుల స్వీకరణ. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళండి సంక్షేమ పథకాలు అందని వారి వివరాలు సేకరించండి. మండలాల వారికి ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రీవెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గానికి శాసన సభ్యుడిగా గెలిచిన తరువాత మంత్రి పొన్నం ప్రభాకర్ తనదైన మార్కు చూపుతున్నారు. ఇప్పటికే ప్రతి మండలంలో అభివృద్ధి వేగంగా పరుగులు పెడుతుండగా అభివృద్ధి తో పాటు ప్రజా సమస్యల పై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఒక రోజు మొత్తం మండలాల వారీగా ప్రత్యేక సమయాన్ని కేటాయించి వారికి ఉన్న వ్యక్తిగత సమస్యలు ఆయా గ్రామాలు, మండలాల వారీగా ఉన్న సమస్యల పై హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వినతులు స్వీకరించారు. అక్కడే పలు అంశాలతో అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేశారు. మరిన్ని సమస్యల పై పరిష్కారానికి మార్గాలు చూపుతూ తానున్నంటూ భరోసానిచ్చారు. ప్రధానంగా సమస్యల్లో తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని చదువుకున్న యువకులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. విద్య వైద్యం, ఉపాధి కల్పన, సాగునీరు అందించడమే తమ ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి నేడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేశారు. ఇప్పటికే గతంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా ద్వారా 5 వేల మంది నిరుద్యోగ యువత కు ఉపాధి కల్పించారు. దాంతో పాటు వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి వెంటనే చొరవ చూపారు. వేసవి కాలం ప్రారంభమైందని గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అటు అధికారులకు ఇటు గ్రామశాఖ అధ్యక్షులకు సూచించారు. గ్రామాల్లో ఉన్న పార్టీ ముఖ్య నేతలకు పలు అంశాల పై సూచించారు. గ్రామాల్లో ఏ సమస్య అన్న తమ దృష్టికి తీసుకురావాలని తమ కార్యాలయంలో నిరంతరం సిబ్బంది పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఇప్పటికే పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణం జరుగుతుందని సూచించారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని, గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణ వేగంగా జరుగుతుందని త్వరలోనే ఈ ప్రాజెక్టు ల ద్వారా సాగునీరు అందిస్తామన్నారు. నియోజకవర్గంలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. ఇంకా గ్రామాల్లో రోడ్లు అవసరం ఉన్నాయా అని ఆరా తీశారు. పలు గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీభవనాలు, కమ్యూనిటీ హాల్ లు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను మంత్రి వద్దకు తీసుకొచ్చారు. గ్రామాల్లో పాత కొత్త నేతలు సమన్వయం చేసుకొని పని చేయాలని పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ మంచి అవకాశాలు వస్తాయని సూచించారు. గ్రామాల్లో ప్రజల చేత నేతలు మంచి పేరు తెచ్చుకోవాలని, గ్రామాల్లో పార్టీ మరింత బలోపేతం దిశగా తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా అన్ని మండల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నేతలు పని చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్,సన్న వడ్ల కు 500 రూపాయల బోనస్ అమలు చేస్తున్నామని గ్రామాల్లో ఇవి రాని వారు వెంటనే అధికారుల వద్ద పిర్యాదు చేయాలని సూచించారు. ఇందుకు పార్టీ నేతలు వారికి అండగా ఉండాలన్నారు.రైతులకు 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామని ఇంకా ఎవరికైనా రెండు లక్షల లోపు రుణమాఫీ పూర్తి కాకపోతే వెంటనే వ్యవసాయ అధికారులను కలిసి వివరాలు ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందని ఇల్లు లేని వారికే మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందిస్తున్నామని ఎన్నికల కోడ్ అయిపోయిన తరవాత కొత్త రేషన్ కార్డులు వస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికే భూమి లేని ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల అయ్యాయని ఎవరికైనా భూమిలేని ఉపాధి కూలీలకు డబ్బులు జమ కాకపోతే తెలిపాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఎవరెంతో వారికంత న్యాయం చేయడానికి కుల గణన చేశామని ఈనెల 6 న జరిగే కేబినెట్ లో 42 శాతం రిజర్వేషన్ ల చట్టబద్ధత పై కేబినెట్ ఆమోదించుకుంటుందని తెలిపారు.

# రూ. 30వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూముల అమ్మకానికి సర్కారు పన్నాగం



**హైదరాబాద్ :** భూముల అమ్మకంపై అసెంబ్లీని తప్పుదోవ పట్టించినందుకు రేవంత్ క్షమాపణలు చేప్పాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేసారు. ప్రతీ అంశం లో ప్లేటు ఫిరాయిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూముల అమ్మకం పై కూడా తన నాలుక ను మడత పెట్టి నిస్సిగ్గుగా నిధుల సమీకరణ కోసం వేలాల బాట పట్టిండు. భూముల వేలం పై మారిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని చూసి ఊసరవెల్లి సైతం ఉరి వేసుకునే పరిస్థితి నెలకొన్నది. “ప్రభుత్వ భూములంటే పెద్దలిచ్చిన ఆస్తి అని, తెలంగాణ జాతి సంపద అని, ఆ భూములను అమ్మితే భవిష్యత్తులో స్మశానాలు నిర్మించాలంటే కూడా భూమి లేకుండా పోతుందని” నాడు పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి మొసలి కన్నీరు కార్చిండని అన్నారు. తాము అధికారంలోకి వస్తే ఇంచు ప్రభుత్వ భూమిని కూడా అమ్మబోము అంటూ ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి ఇపుడు వేల కోట్ల విలువైన భూములను అగ్రాస్ వేసేందుకు తెరలేపిండని అన్నారు.

డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కపట బుద్ధిని ఆధారాలతో సహా బయటపెట్టాను. జూన్ 26, 2024 నాడు విడుదల చేసిన జీవో ఎంఎస్ 54తో ఎకరానికి 75 కోట్ల చొప్పున మొత్తం 30వేల కోట్ల విలువైన భూములను అమ్ముతున్నారని నేను అసెంబ్లీలో నిలదీస్తే.. అలాంటిదేమి లేదని, టీజీఐఐసీకి చేస్తున్న బూ బదలాయింపు మాత్రమేనని బుకాయించారు. ఆ భూములను అమ్ముకోవాలన్నా మీకు, మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ గారు పదేళ్ల కాలంలో సాధించిన అభివృద్ధిని ప్రచారం చేసుకోకతప్పడం లేదని అన్నారు.రేవంత్ రెడ్డి గారూ.. సీఆర్ చేసిన అభివృద్ధి మీరు ఎంత ప్రయత్నం చేసి దాచినా దాగదు. అసత్యాలు ప్రచారం చేయడం, ప్రతిపక్షాలను బుకాయించడం వంటివి ఇకనైనా మానుకోవాలని హితవు పలుకుతున్నా. భూములు అమ్మబోమని ప్రజలను, అసెంబ్లీని సైతం తప్పుదోవ పట్టించినందుకు యావత్ తెలంగాణకు క్షమాపణలు చెప్పాలని బీ ఆర్ ఎస్ పక్షాన ప్రభుత్వాన్నిడిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వ భూములు అమ్మితే స్మశానానికి కూడా జాగ ఉండదన్న రేవంత్ రెడ్డి.. ఇప్పుడు స్మశానాలకు భూములు ఎక్కడ పుట్టిస్తారో చెప్పాలని అన్నారు.

## వైఎస్ఆర్సీపీ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న రెడ్డి శాంతి..



**పాతపట్నం మార్చి 04, ప్రజా జ్యోతి న్యూస్** వైఎస్ఆర్సీపీ పార్టీ రీజినల్ కో – ఆర్డినేటర్ కురసాల కన్నబాబు జిల్లాకి విచ్చేసిన సందర్భంగా శ్రీకాకుళంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు, అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు పార్టీ ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రసంగిస్తూ అందరూ కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు వ్యాఖ్యలు పై తీవ్రంగా ఖండించారు.

## కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం




**మార్చి 4 ప్రజా జ్యోతి రిపోర్టర్. వీరబాబు** రాజా ద్వితీయ వర్ధంతి సందర్భంగా ప్రతిపాడు మండలం గజ్జనపూడి గ్రామంలో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు గ్రామ టిడిపి నాయకులు దాకార పుకృష్ణ. స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో, రాజమండ్రి గౌతమి నేత్రాలయంవారి చరణ్ కంటి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన వుచిత కంటి వైద్య శిబిరంలో వైద్య సేవలందించారు అందించారు. సుమారు వందమందికి పైగా కల పరీక్షలు చేపట్టగా పలువురు శుక్లాల ఆపరేషన్ నిమిత్తం రాజమండ్రి రిఫర్ చేసారు. పలువురుకి కంటి పరక్షలు ప్రకారం కళ్ళజోళ్ళు మందులు ఉచితంగా అందజేశారు.. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కృష్ణ మాట్లాడుతూ స్వర్గీయ పరుపులు రాజా ద్వితీయ వర్ధంతి సందర్భంగా గజ్జనపూడి గ్రామంలో గ స్వామి వివేకానంద యూత్ తదితరుల ప్రోత్సాహంతో ఈ విచిత్ర కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్వర్గీయ వరుపుల రాజా వైద్యం,విద్య, పట్ల నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సేవలు చేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన స్ఫూర్తితోనే ఈరోజు ఈ నేత్ర శిబిరం చేపట్టామని అన్నారు. దీనికి సహకరించిన వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మంతెనపద్మనాభ రాజు, గ్రామ టిడిపి కార్యకర్తలకు ఈ కార్యక్రమంలో గొంప గంగరాజు కట్టా చంటి గువేరా పల్లా దుర్గ పల్లా దేవుళ్ళు పంది శ్రీనివాస్ వెంకటేష్ సతీష్ కుమార్. వీర నాగేశ్వరరావు పక్కుర్తి శివ బర్ల చిట్టబాబు మొదలైన వారు పాల్గొన్నారు

## ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం- మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్..

వైసిపి నాయకులు రైతులపై కపట ప్రేమ చూపించొద్దని హితవు..

హెూం అనితమ్మ సారథ్యంలో రైతులకు అన్ని విధాలా మేలు...



**నక్కపల్లి (ప్రజా జ్యోతి ప్రతినిధి)** రైతు మేలే కోరే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండల టిడిపి పార్టీ కార్యాలయంలో ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతు ముసుగులో ఉన్న కొంతమందితో ఆందోళన చేయడంతో ఆయన సమాధానమిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వైసీపీని తిరస్కరించిన నాయకులు మాత్రం ప్రజలను మధ్య పెట్టే కార్యక్రమాలు చేయడం దారుణమన్నారు.హెూం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాలతో ప్రతి ధాన్యం గింజను కూటమి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులెవరూ ఆందోళన చెందవద్దని ఆయన అన్నారు.ఈ విషయంపై అధికారులతో మాట్లాడటం జరిగిందని త్వరలో ప్రతి గింజను కూటమి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు.రైతులకు బడ్జెట్లో కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు.కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు సాగడంతో వైసీపీకి మనుగడ ఉండదని చూసి ఓర్వలేకే ప్రజలను మభ్యపెడుతూ రెచ్చగొడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు,వైబోయిన రమణ,దార్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పరిసరాల్లో పార్కులు అభివృద్ధి చేయాలి:

**హైదరాబాద్ :** హైదరాబాద్ పరిసరాల్లో పార్కులు అభివృద్ధి చేయాలి భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర శాఖల బడ్జెట్ ప్రతిపాదనలపై డిప్యూటీ సీఎం భట్టి భట్టి విక్రమార్క మంగళవారం సమీక్ష నిర్వహించారు. దేవదాయ, అటవీ, పర్యావరణ శాఖల ప్రతిపాదనలపై సమీక్షించారు. మేడారం జాతర, గోదావరి పుష్కరాలకు ఇప్పటినుంచే ప్రణాళిక ఉండాలని తెలిపారు. పర్యాటకులను ఆకర్షించేలా పులుల అభయారణ్యాలను తీర్చిదిద్దాలని సూచించారు హైదరాబాద్ పరిసరాల్లో పార్కులు అభివృద్ధి చేయాలని భట్టి అధికారులను ఆదేశించారు.

## పెళ్లి బృందం బస్సుకు ప్రమాదం ప్రయాణికులకు గాయాలు

**సంగారెడ్డి :** సంగారెడ్డి నుంచి హైదరాబాద్ వెళ్తున్న పెళ్లి బృందం బస్సు ప్రమాదానికి గురయింది. బ్రేక్ పెయిల్ కావడంతో ఇస్నాపూర్ వద్ద కల్వర్టును ఢీ కొట్టింది. ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న వారిలో ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. బస్సు డ్రైవర్ చాకచక్యంతో పెను ప్రమాదం తప్పింది.



# డయాబెటిస్ వారు బ్లాక్ కాఫీ తాగితే ఏమవుతుంది?

బ్లాక్ కాఫీ ఆరోగ్యానికి హానికరం అని ఒక అపోహ ఉంది.. కానీ అది నిజం కాదు. జిమ్‌కి వెళ్లే ముందు దీన్ని తాగడం వల్ల శక్తి పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కాఫీలో కెఫిన్ ఉంటుందని, ఇది జీవక్రియను పెంచుతుందని, శరీర కొవ్వును తగ్గిస్తుందని చాలా మంది నిపుణులు అంటున్నారు. అంతేకాకుండా, ఇది వ్యాయామం చేసేటప్పుడు శక్తిని నిర్వహిస్తుంది. ఇది బరువును కూడా నియంత్రిస్తుందని చెబుతున్నారు. ఈ బ్లాక్ కాఫీని పాలు, చక్కెర కలపకుండా తయారుచేసే ఒక సాధారణ కాఫీ. ఇది వేడి నీటిలో కాఫీ గింజలను మరిగించడం ద్వారా తయారుచేస్తారు. ఇది బలమైన, చేదు రుచిని కలిగి ఉంటుంది. బ్లాక్ కాఫీలో కేలరీలు తక్కువగా ఉంటాయి. జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. ఇది బరువు తగ్గడానికి లేదా ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇలాంటి డయాబెటిస్ ఉన్నవారు బ్లాక్ కాఫీ తాగడం వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బ్లాక్ కాఫీ తాగడం వల్ల టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించవచ్చని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. బ్లాక్ కాఫీ ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడుతుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. అంతేకాదు.. బ్లాక్ కాఫీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. బ్లాక్ కాఫీలో కెఫిన్ ఉంటుంది. ఇది ఒక ఉద్దీపన. ఇది శక్తి స్థాయిలను పెంచడానికి అలసటను తగ్గించడానికి సహాయపడుతుంది. కెఫిన్ మెదడు పనితీరును మెరుగుపరుస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, ప్రతిచర్య సమయాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. తక్కువ మోతాదులో బ్లాక్ కాఫీ తీసుకోవటం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. బ్లాక్ కాఫీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. బ్లాక్ కాఫీ శారీరక పనితీరును పెంచుతుంది. వ్యాయామం చేసే ముందు బ్లాక్ కాఫీ తాగడం వల్ల పనితీరు మెరుగుపడుతుంది. అధికంగా బ్లాక్ కాఫీ తాగడం వల్ల నిద్రలేమి, ఆందోళన , గుండెల్లో మంట వంటి దుష్ప్రభావాలు కలుగుతాయి. కాబట్టి, మితంగా తీసుకుంటేనే మంచి ఫలితాలు పొందుతారని నిపుణులు చెబుతున్నారు. అలాగే, మీకు డయాబెటిస్ ఉంటే, బ్లాక్ కాఫీ తాగడానికి ముందు మీరు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# ఖాళీ కడుపుతో తినడం వల్ల కలిగే ప్రయోజనాలు..



మామిడిలో విటమిన్లు ఎ, ఇ, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మానికి మేలు చేస్తాయి. కానీ మామిడికాయ స్వభావం వేడిగా ఉంటుంది. కాబట్టి తినడానికి ముందు నీటిలో నానబెట్టాలి. తద్వారా చర్మ సంబంధిత సమస్యలు ఉండవు. మామిడిలో కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. ఇది బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. దీని తొక్కలో ఫైటోకెమికల్స్ ఉంటాయి. ఇవి కొవ్వును కరిగించేవిగా పనిచేస్తాయి. వేసవి కాలం అంటే మామిడి పండ్ల సీజన్. మామిడి పండ్ల గురించి చెప్పాలంటే.. ముందుగా పచ్చి మామిడి కాయను గుర్తు చేసుకోవాలి.. పచ్చి మామిడి కాయ ముక్కలను ఎర్ర కారం, నల్ల ఉప్పుతో కలిపి తింటే కలిగే మజానే వేరు. ఇప్పటికీ నోటిలో నీళ్ళు ఊరేలా చేస్తుంది. అయితే, పచ్చి మామిడి, పండ్లు కూడా తినడానికి రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంది. అందుకే పండ్లలో రా రాజు 'మామిడి' అని పిలుస్తారు. ఇది చాలా మందికి ఇష్టమైన పండు. మామిడి పండు రుచికరంగా ఉండటమే కాకుండా పోషకాలు కూడా సమృద్ధిగా ఉంటాయి. మామిడి పండ్లు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ఇక్కడ మనం తెలుసుకుందాం. మామిడిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అందువల్ల ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. పచ్చి మామిడి తినడం వల్ల మంట, అజీర్ణం, విరేచనాలు వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. మామిడిలో పొటాషియం ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి మంచిది. పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. శరీరంలోని ఎలక్ట్రోలైట్లను సమతుల్యం చేస్తుంది. మామిడిలో విటమిన్ సి ఉంటుంది. ఇది యాంటీఆక్సిడెంట్, రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. మామిడి పండ్లలో క్యాన్సర్‌తో పోరాడటానికి సహాయపడే ఇతర ఫైటోకెమికల్స్ ఉంటాయి. మామిడిలో బీటా కెరోటిన్ ఉంటుంది, ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మామిడిలో విటమిన్లు ఎ, ఇ, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మానికి మేలు చేస్తాయి. కానీ మామిడికాయ స్వభావం వేడిగా ఉంటుంది. కాబట్టి తినడానికి ముందు నీటిలో నానబెట్టాలి. తద్వారా చర్మ సంబంధిత సమస్యలు ఉండవు. మామిడిలో కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. ఇది బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. దీని తొక్కలో ఫైటోకెమికల్స్ ఉంటాయి. ఇవి కొవ్వును కరిగించేవిగా పనిచేస్తాయి.

# 30 రోజులు ఒక ఆరెంజ్ తినండి!



ఆరెంజ్ ఆరోగ్య ప్రయోజనాలు ఇందులో విటమిన్ సి కావల్సినంతగా ఉంటుంది. ఇది శరీరాన్ని డీటాక్స్ చేసేందుకు అద్భుతంగా ఉపయోగపడుతుంది. వివిధ రకాల వ్యాధుల్నించి కాపాడుతుంది. బరువు నియంత్రణ వెయిట్ లాస్ ప్రక్రియలో నారిజం అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో కేలరీలు తక్కువగా ఉండి ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. తాజా పండ్లలో మన ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. అలాంటి పండ్లలో నారింజ ఒకటి. నారింజలో ఉండే విటమిన్లు మనల్ని అనేక రకాల ఆరోగ్య సమస్యలు రాకుండా చేస్తాయి. వీటిలో విటమిన్ సి, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు , ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. అయితే, ఒక నెల రోజుల పాటు నారింజ క్రమం తప్పకుండా తీసుకుంటే..దాని అద్భుతమైన ప్రయోజనాలను పొందుతారు. 30 రోజుల పాటు నారింజ క్రమం తప్పకుండా తింటే ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం.ఒక నెల రోజుల పాటు క్రమం తప్పకుండా నారింజ తినటం వల్ల కలిగే ప్రయోజనాలు మీరు ఊహించలేరు. దీంతో చాలా వ్యాధులకు చెక్ పెట్టవచ్చు.రోజుకో ఆరెంజ్ తినటం వల్ల చాలు జలుబు, దగ్గు, సీజనల్ లేదా వైరల్ ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షించుకోవచ్చు. ఆరెంజ్ ఆరోగ్య ప్రయోజనాలు ఇందులో విటమిన్ సి కావల్సినంతగా ఉంటుంది. ఇది శరీరాన్ని డీటాక్స్ చేసేందుకు అద్భుతంగా ఉపయోగపడుతుంది. వివిధ రకాల వ్యాధుల్నించి కాపాడుతుంది. బరువు నియంత్రణ వెయిట్ లాస్ ప్రక్రియలో నారిజం అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో కేలరీలు తక్కువగా ఉండి ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. అంతేకాదు..రోజుకొక ఆరెంజ్ తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఆరెంజ్ అనేది పొటాషియం, ఫైబర్‌తో పుష్కలంగా ఉంటుంది. కొలెస్ట్రాల్ నియంత్రిస్తుంది. చర్మ సంరక్షణలోనూ నారింజ అద్భుతమైన మేలు చేస్తుంది. చర్మానికి సహజసిద్ధంగా నిగారింపును ఇస్తుంది. ముడతలు దూరం చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా చర్మం అంతర్గతంగా ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణక్రియ ఆరెంజ్ తినడం వల్ల మలబద్ధకం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు దూరమవుతాయి. ఇందులో ఉండే ఫైబర్, నేచురల్ ఎంజైమ్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. నారింజలోని విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది.

# నానబెట్టిన ఖర్జూరాలు తింటే ఈ లాభాలు కలుగుతాయి..

ఖర్జూరం రుచిగా ఉండటమే కాదు. ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఎండిన ఖర్జూరంలో ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ బి6, రాగి, ఫైబర్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఖర్జూరంలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియకు మంచిది. ప్రతిరోజూ ఖర్జూరం తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు ఉంటాయి. అయితే, ఎండిన ఖర్జూరం పండును రోజూ నానబెట్టి తినడం ద్వారా చాలా ఆరోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చునని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ 2 నానబెట్టిన ఖర్జూర పండ్లు తినడం వల్ల ప్రేగు కదలిక సులభతరం అవుతుంది. మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. పాలలో నానబెట్టిన ఖర్జూరం తినడం వల్ల శరీరంలో కాల్షియం పరిమాణం రెట్టింపు అవుతుంది. ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలను కూడా దీని ద్వారా నయం చేయవచ్చు. ప్రతిరోజూ 2 నానబెట్టిన ఖర్జూరాలు తినడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది మరియు పదును పెడుతుంది. మెదడు నరాలలో వాపు తగ్గుతుంది. రోజూ 2 నానబెట్టిన ఖర్జూరాలు తినడం వల్ల బరువు పెరగడంలో సహాయపడుతుంది. శరీరంలో ఆరోగ్యకరమైన కొవ్వు కూడా పెరుగుతుంది. ఖర్జూరంలో ఇనుము ఉంటుంది. ఇది రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది. శరీరంలో ఆక్సిజన్ స్థాయిని కూడా పెంచుతుంది. ఖర్జూరాలు సహజ చక్కెరకు ఆరోగ్యకరమైన మూలం. వాటిలో గ్లూకోజ్, సుక్రోజ్, ఫ్రక్టోజ్ ఉంటాయి. ఉదయం ఖాళీ కడుపుతో నానబెట్టిన ఖర్జూర పండ్లను తినడం వల్ల శరీరం రోజంతా చురుగ్గా, శక్తితో నిండి ఉంటుంది. ఖర్జూరాలను నానబెట్టడం వల్ల పోషకాలు సులభంగా అందుతాయి. పిల్లలకు రోజూ నానబెట్టిన ఖర్జూరం ఇవ్వడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రక్తహీనత సమస్య తగ్గుతుంది. ఒక ఖర్జూరంతో మొదలుపెట్టి.. రోజుకు 2, 3 కూడా ఇవ్వవచ్చు. వీటిని వారికి డైరెక్ట్ గా ఇవ్వచ్చు. లేదా మెత్తగా చేసి పాలల్లో కలిపి ఇవ్వవచ్చు. నానబెట్టిన ఖర్జూరం తినడం వల్ల హానికరమైన కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. గుండె ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అధిక రక్తపోటును నియంత్రిస్తుంది. జీర్ణక్రియ మెరుగుపరుస్తుంది. గ్యాస్, అసిడిటీ లాంటి సమస్యలను తగ్గిస్తుంది. పొట్టను శుభ్రంగా ఉంచుంది. ఖర్జూరంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా మరియు మెరిసేలా ఉంచుతాయి. ఖర్జూరాలు చాలా రుచిగా ఉంటాయి. కాబట్టి చాలామంది వీటిని ఎప్పుడుపడితే అప్పుడే తింటుంటారు. కానీ, సరైన పద్ధతిలో తింటే రెట్టింపు ప్రయోజనాలు అందుతాయని నిపుణులు చెబుతున్నారు. వీటిని ప్రతిరోజూ రాత్రి 2 లేదా 3 నానబెట్టుకొని తెల్లారి ఉదయం ఖాళీ కడుపుతో తింటే మంచి ఫలితాలు చూడవచ్చని నిపుణులు చెబుతున్నారు.



## బిజినెస్

# ప్రపంచంలోనే అత్యంత ధనిక నగరం

### భారత్‌లో టెస్లా మొదటి షోరూమ్ ఇక్కడే..




ఎలోన్ మస్క్ నేతృత్వంలోని ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా ఇండియా లోకి అడుగుపెట్టడానికి చాలా సమయం పట్టింది. భారతదేశంలో కార్యాచరణ ప్రయత్నాలను వేగవంతం చేసిన తర్వాత ఆటోమేకర్ ఇప్పుడు భారతదేశంలో తన మొదటి షోరూమ్‌ను ప్రారంభించడానికి ఒప్పందాన్ని ఖరారు చేసింది. ముంబైలో తన మొదటి షోరూమ్ కోసం ఒప్పందాన్ని ఖరారు చేయడంతో టెస్లా భారతదేశంలో ప్రారంభించటానికి దగ్గరగా ఉంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ మార్కెట్‌లోకి ప్రవేశించడానికి సిద్ధమవుతున్న ఈ సమయంలో కంపెనీకి ఇది ఒక ముఖ్యమైన అడుగు. ఇటీవలి మీడియా నివేదికల ప్రకారం, టెస్లా ముంబైలోని ప్రధాన బాంద్రా-కుర్లా కాంప్లెక్స్‌లో 4,000 చదరపు అడుగుల వాణిజ్య సముదాయాన్ని బుక్ చేసుకుంది. ఈ ఫ్లాగ్‌షిప్ షోరూమ్ టెస్లా తాజా ఎలక్ట్రిక్ మోడళ్లను ప్రదర్శిస్తుంది. టెస్లా నెలవారీ అద్దెను దాదాపు రూ.35 లక్షలు (చదరపు అడుగుకు రూ.900)గా నిర్ణయించింది. లీజు ఒప్పందం ఐదు సంవత్సరాలు. టెస్లా ఇప్పటికే ఢిల్లీలోని ఏరోసిటీ కాంప్లెక్స్‌లో రెండవ షోరూమ్‌ను ప్రారంభించాలని యోచిస్తోంది. టెస్లా భారతదేశంలో తన ఉనికిని విస్తరించాలని యోచిస్తోంది. అలాగే దీని కోసం కంపెనీ ఢిల్లీ, ముంబై, పూణే వంటి నగరాల్లో అనేక ప్రాంతాలను ఎంచుకోగా, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్, ప్రధాని నరేంద్ర మోడీ మధ్య జరిగిన సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ కంపెనీ తన మొదటి షోరూమ్‌ను ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో ప్రారంభించాలని యోచిస్తోంది. ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ప్రాంతాలలో ఒకటి. దీనితో పాటు టెస్లా ఢిల్లీలోని ఏరోసిటీలో తన షోరూమ్‌ను కూడా ప్రారంభించాలని యోచిస్తోంది. భారతదేశంలోకి టెస్లా ప్రవేశం ఎలక్ట్రిక్ వాహన మార్కెట్‌లో పోటీని పెంచడమే కాకుండా భారతదేశ ఆటోమొబైల్ రంగానికి ఒక కొత్త విప్లవంగా కూడా నిరూపించుకోనుంది.

### ఓలా ఎలక్ట్రిక్‌లో వెయ్యి మందిపై వేటు!



ద్విచక్ర విద్యుత్ వాహనాల తయారీ దారు ఓలా ఎలక్ట్రిక్ మరోమారు ఉద్యో గులపై వేటుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ దఫా వెయ్యి మంది సిబ్బందికి ఉద్వాసన పలుకనుందని బ్లూమ్‌బర్గ్ ఓ నివేదికలో వెల్లడించింది. ఇందులో శాశ్వత, కాంట్రాక్టు ఉద్యోగులున్నారు. ప్రొక్యూర్‌మెంట్, కస్టమర్ రిలేషన్స్, ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సహా పలు విభాగాల్లో ఉద్వాసనలు ఉన్నట్లు తెలుస్తోంది. గతేడాది నవంబర్‌లోనూ 500 మందిని రోడ్డున పడేసింది. కాగా.. ఇటీవల కంపెనీకి నష్టాలు పెరగడంతో పొదుపు చర్యలకు దిగుతోంది. ఉద్వాసనలపై మళ్లీ వార్తలు రావడంతో ఆ కంపెనీ ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో ఓలా ఎలక్ట్రిక్ రూ.564 కోట్ల నికర నష్టాలను చవిచూసింది. గతేడాది ఇదే త్రైమాసికంలోని రూ.376 కోట్ల నష్టాలతో పోల్చితే మరింత పెరిగాయి. విద్యుత్ వాహన రంగంలో పెరుగు తున్న పోటీ.. మరోవైపు ఆదాయాలు తగ్గుముఖం పట్టడం, సర్వీసు లోపాలను సరిదిద్దుకునేందుకు ఇటీవల భారీ మొత్తంలో వ్యయాలు చేయడం ఆ కంపెనీ బ్యాలెన్స్‌షీట్‌పై మరింత ఒత్తిడిని పెంచాయి. విస్తరణలో భాగంగా తన స్టోర్లను 800 నుంచి ఏకంగా 4,000కు పెంచేసింది. కొన్ని నెలలుగా ఓలా ఎలక్ట్రిక్ పలు వివాదాలతో తన బ్రాండ్ గుర్తింపును కోల్పోయే పరిస్థితి చోటు చేసుకుంది. ముఖ్యంగా అమ్మకాల తర్వాత సర్వీసింగ్‌కు సంబంధించిన కార్యకలాపాలు, సేవలపై వాహనదారుల నుంచి భారీగా ఫిర్యాదులు చేస్తున్నారు.



ఈ నగరం మీడియా, టెక్నాలజీ, ఫ్యాషన్, హెల్త్‌కేర్, రియల్ ఎస్టేట్‌లలో కూడా ప్రపంచ అగ్రగామిగా ఉంది. ఇక్కడ సాంకేతిక పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోంది. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి పెద్ద టెక్ కంపెనీలు ఈ నగరంలో తమ వ్యాపారాన్ని విస్తరిస్తున్నాయి. ఫ్యాషన్ పరిశ్రమలో దాదాపు 180,000 మంది పనిచేస్తున్నారు. ప్రపంచంలోని అత్యంత ధనవంతుల జాబితాలో అమెరికా ఆధిపత్యం చెలాయించింది. మనం టాప్ 10 జాబితాను పరిశీలిస్తే, వారిలో తొమ్మిది మంది అమెరికాకు చెందినవారు. కానీ ప్రపంచంలోని అత్యంత ధనవంతులు ఏ నగరంలో నివసిస్తున్నారో మీకు తెలుసా? ఆ నగరమే న్యూయార్క్. ఈ అమెరికన్ నగరం 2024 హెన్లీ అండ్ పార్ట్‌నర్స్ జాబితాలో ప్రపంచంలోనే అత్యంత ధనిక నగరం అనే బిరుదును మరోసారి పొందింది. ఈ నగరంలో 349,500 మంది మిలియనీర్లు, 675 మంది సెంట్-మిలియనీర్లు (కనీసం %వి%100 మిలియన్ల సంపద ఉన్న వ్యక్తులు), 60 మంది బిలియనీర్లు ఉన్నారు. అందుకే దీనిని ప్రపంచంలోనే అత్యంత ధనిక నగరం అని పిలుస్తారు. ప్రపంచంలోని 50 ధనిక నగరాల జాబితాలో 11 నగరాలు అమెరికా నుండి ఉన్నాయి. 2023 సంవత్సరంలో, న్యూయార్క్ ఆర్థిక వ్యవస్థ దాదాపు %వి%1 ట్రిలియన్లు. అమెరికన్ స్టాక్ మార్కెట్ వాల్ స్ట్రీట్ ఈ నగరంలో ఉండటం వల్ల దీనిని అమెరికా ఆర్థిక రాజధాని అని కూడా పిలుస్తారు. న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మరియు చీూూణూూ ప్రపంచంలోనే అతిపెద్ద స్టాక్ మార్కెట్లు. సెక్యూరిటీల పరిశ్రమ ఒక్కటే 181,000 మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది మరియు బిలియన్ల డాలర్ల పన్నులను చెల్లిస్తుంది. ప్రపంచంలోని అనేక ప్రముఖ ఆర్థిక సంస్థల ప్రధాన కార్యాలయాలు కూడా ఇక్కడే ఉన్నాయి. వీటిలో జేపీ మోర్గాన్ చేజ్, సిటీ గ్రూప్, మోర్గాన్ స్టాన్లీ, గోల్డ్‌మన్ సాచ్స్ ఉన్నాయి. ఈ నగరం మీడియా, టెక్నాలజీ, ఫ్యాషన్, హెల్త్‌కేర్, రియల్ ఎస్టేట్‌లలో కూడా ప్రపంచ అగ్రగామిగా ఉంది. ఇక్కడ సాంకేతిక పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోంది. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి పెద్ద టెక్ కంపెనీలు ఈ నగరంలో తమ వ్యాపారాన్ని విస్తరిస్తున్నాయి. ఫ్యాషన్ పరిశ్రమలో దాదాపు 180,000 మంది పనిచేస్తున్నారు. ది న్యూయార్క్ టైమ్స్, చీదీజ, కొండే నాస్ట్ వంటి ప్రధాన మీడియా సంస్థలు కూడా ఇక్కడి నుండి పనిచేస్తాయి. న్యూయార్క్‌లో ఇల్లు కొనడం అంత సులభం కాదు. ఇక్కడి స్థిరాస్తి ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనది. నగరంలోని ఫిఫ్త్ అవెన్యూ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన షాపింగ్ వీధిగా పరిగణిస్తారు. ఇక్కడ ఇంటి అద్దె కూడా అమెరికాలోనే అత్యధికం.

# తులం బంగారం ధర లక్ష దాటుతుందా..?

బంగారం, వెండి ధరలను మీరు మీ ఇంటి నుంచే తెలుసుకోవచ్చు. స్థానిక పన్నులు, ఇతర పన్నులు దీనికి జోడిస్తారు. అందువల్ల, ధర నగరం నుండి నగరానికి మారుతూ ఉంటుంది. ధరలను ఇండియన్ బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ ప్రకటిస్తుంది. బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. గత పదేళ్లుగా చూసుకుంటే ధరలు గణనీయంగా పెరిగాయి. ద్రవ్యోల్బణం, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, కేంద్ర బ్యాంకు విధానాలు, పెట్టుబడిదారుల మనోభావాలలో మార్పులు వంటి అంశాలు ఈ పెరుగుదలకు దోహదపడ్డాయి. 2011లో దాదాపు రూ. 25,000 ఉన్న బంగారం ధర.. ఇప్పుడు దాదాపు రూ. 86,000పైగా చేరుకుంది. ఆర్థిక సంక్షోభం నుండి బయటపడటానికి బంగారం సహాయపడుతుందని ఇన్వెస్టర్లు విశ్వసిస్తున్నారు. 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 25,000 నుండి రూ. 50,000కి చేరుకోవడానికి 9 సంవత్సరాలు పట్టింది. ఇలాగే రూ. 50,000 నుండి రూ. 75,000కి చేరుకోవడానికి కేవలం రెండు సంవత్సరాలు పట్టింది. ఇప్పుడు, బంగారం వేగంగా రూ. 86,000 (10 గ్రాములకు) మించి పెరుగుతోంది. ద్రవ్యోల్బణం, కరెన్సీ విలువ తగ్గడం %-%



ద్రవ్యోల్బణం పెరిగితే, రూపాయి బలహీనపడినప్పుడు, బంగారం ధర పెరుగుతుంది. బడ్జెట్‌కు ముందు బంగారం, వెండి ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఇన్వెస్టర్లు, సాధారణ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ పెరగడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్‌లో అస్థిరత, అమెరికన్ విధానాల కారణంగా ప్రజలు సురక్షితమైన పెట్టుబడిగా బంగారం కొనుగోలును పెంచుతున్నారు. దీని కారణంగా దాని ధర నిరంతరం పెరుగుతోంది. వడ్డీరేట్లను తగ్గించడంతోపాటు ప్రపంచ మార్కెట్‌లో అనిశ్చితి కొనసాగితే బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, వివాహాలు, పండుగ సీజన్లలో వారి డిమాండ్ ఎక్కువగా ఉండవచ్చు దీని కారణంగా ధరలు అధిక స్థాయిలో ఉండవచ్చు. కేంద్ర బ్యాంకులలో పెరుగుతున్న బంగారు నిల్వలు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సహా అనేక దేశాల కేంద్ర బ్యాంకులు తమ బంగారు నిల్వలను పెంచుతున్నాయి. స్టాక్ మార్కెట్ అస్థిరత.. ఈక్విటీ మార్కెట్‌లో అధిక అనిశ్చితి ఉంటే, పెట్టుబడిదారులు బంగారంపై ఎక్కువ దృష్టి పెడతారు. అయితే ఈ ఏడాదిలో తులం బంగారం ధర రూ.1 లక్షల వరకు పెరిగే అవకాశాలు ఉన్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అయితే ప్రస్తుత బంగారం ధర రూ. 84,300. రూ. 1,00,000 చేరుకోవడానికి, 13.5% పెరుగుదల అవసరం. ప్రస్తుత ప్రపంచ ట్రెండ్‌ను బట్టి ఇది సాధ్యమే.

# సెమీస్‌లో ఆసీస్‌ను చిత్తు చేసిన భారత్

## స్పోర్ట్స్

ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఎడిషన్ భారత్ ఫైనల్లోకి ప్రవేశించింది. దుబాయ్ వేదికగా ఇవాళ (మార్చి 4) జరిగిన తొలి సెమీస్‌లో టీమిండియా ఆసీస్‌ను 4 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. తద్వారా ఛాంపియన్స్ ట్రోఫీలో వరుసగా మూడోసారి (మొత్తంగా ఐదోసారి) ఫైనల్స్‌కు చేరింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌటైంది.

స్టీవ్ స్మిత్ (73), అలెక్స్ క్యారీ (61) అర్ధ సెంచరీలతో రాణించారు. ఆసీస్ ఆటగాళ్లలో ట్రవిస్ హెడ్ 39, కూపర్ కన్నోలీ 0, లబూషేన్ 29, జోస్ ఇంగ్లిస్ 11, మ్యాక్స్‌వెల్ 7, డ్వార్షుయిస్ 19, ఆడమ్ జంపా 7, నాథన్ ఇల్లిస్ 10 పరుగులు చేశారు. భారత బౌలర్లలో మహ్మద్ షమీ 3 వికెట్లు పడగొట్టగా.. వరుణ్ చక్రవర్తి, రవీంద్ర జడేజా తలో 2, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ చెరో? వికెట్ దక్కించుకున్నారు. ఈ మ్యాచ్‌లో భారత్ ఒకే ఒక స్పెషలిస్ట్ పేసర్‌తో (షమీ) బరిలోకి దిగినప్పటికీ ఆసీస్‌ను ఆలౌట్ చేయడంలో సఫలమైంది. ఛేదనలో విరాట్ (84) చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడటంతో భారత్ 48.1 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. మ్యాక్స్‌వెల్ బౌలింగ్‌లో సిక్సర్ బాది కేఎల్ రాహుల్ (42 నాటౌట్) మ్యాచ్‌ను ఫినిష్ చేశాడు. ఆఖర్లో హార్దిక్ (24 బంతుల్లో? 28) మెరుపు ఇన్నింగ్స్ ఆడగా.. భారత్ గెలుపులో శ్రేయస్ అయ్యర్ (45), అక్షర్ పటేల్ (27)



తలో చేయి వేశారు. కెప్టెన్ రోహిత్ శర్మ (28) టీమిండియాకు మెరుపు ఆరంభాన్ని అందించాడు. భారత ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్ గిల్ (8) ఒక్కడే సింగిల్ డిజిట్ స్కోర్‌కు ఔటయ్యాడు. ఆసీస్ బౌలర్లలో ఇల్లిస్, జంపా తలో రెండు వికెట్లు పడగొట్టగా.. డ్వార్షుయిస్, కన్నోలీ చెరో వికెట్ దక్కించుకున్నారు. ఆసీస్ నిర్దేశించిన 265 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంతో భారత్ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఐసీసీ వన్డే ఈవెంట్లలో ఆసీస్ నిర్దేశించిన అత్యధిక లక్ష్యాన్ని ఛేదించిన జట్టుగా రికార్డు నెలకొల్పింది. కాగా, రేపు (మార్చి 5) జరుగబోయే రెండో సెమీఫైనల్లో సౌతాఫ్రికా, న్యూజిలాండ్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్ లాహోర్ వేదికగా జరుగనుంది. ఈ మ్యాచ్‌లో విజేతతో భారత్ మార్చి 9న జరిగే ఫైనల్లో తలపడుతుంది.

### రోహిత్ శర్మ 'చెత్త' రికార్డు!



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఖాతాలో ఓ చెత్త రికార్డు నమోదైంది. వన్డేల్లో వరుసగా అత్యధిక సార్లు టాస్ ఓడిన సారథుల జాబితాలోకి హిట్‌మ్యాన్ చేరాడు. నెదర్లాండ్స్ మాజీ కెప్టెన్ పీటర్ బొరెన్ పేరిట ఉన్న రికార్డును అతడు సమం చేశాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 టోర్నమెంట్ తొలి సెమీ ఫైనల్లో టీమిండియా- ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్‌సందర్భంగా రోహిత్ ఖాతాలో ఈ ఫీట్ నమోదైంది. కాగా ఫిబ్రవరి 19న పాకిస్తాన్ వేదికగా మొదలైన ఈ వన్డే టోర్నీలో టీమిండియా మాత్రం దుబాయ్‌లో తమ మ్యాచ్‌లు ఆడుతోంది. గ్రూప్-'ఎ'లో భాగంగా తొలుత బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లను ఓడించి సెమీస్ చేరిన రోహిత్ సేన.. గ్రూప్ దశలో ఆఖరిదైన న్యూజిలాండ్ మ్యాచ్‌లోనూ గెలిచి టాపర్‌గా నిలిచింది. అయితే, ఈ మూడు మ్యాచ్‌లలో రోహిత్ శర్మ టాస్ ఓడిపోవడం గమనార్హం. తాజాగా ఆస్ట్రేలియాతో మంగళవారం నాటి సెమీస్ మ్యాచ్‌లోనూ రోహిత్‌ను మరోసారి దురదృష్టం పలకరించింది. టాస్ గెలిస్తే తమకు నచ్చిన విధంగా మ్యాచ్‌లో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుంది. అయితే, గత పదకొండు సందర్భాల్లోనూ రోహిత్ టాస్ ఓడి ప్రత్యర్థి జట్టుకే మొదటి ఛాయిస్ ఇచ్చేశాడు. వరుసగా పదకొండుసార్లు టాస్ ఓడిపోయాడు. ఇక వన్డే ఇంటర్నేషనల్స్‌లో వరుసగా అత్యధిక సార్లు టాస్ ఓడిన కెప్టెన్‌గా బ్రియన్ లారా ముందున్నాడు. అతడి తర్వాతి స్థానంలో పీటర్ బొరెన్, రోహిత్ శర్మ కొనసాగుతున్నారు.

**గ్రూప్ దశలోనే ఆ జట్ల ఇంటిబాట**


కాగా చాంపియన్స్ ట్రోఫీ-2025లో మొత్తం ఎనిమిది జట్లు భాగమయ్యాయి. ఆతిథ్య జట్టు హోదాలో నేరుగా పాకిస్తాన్ అర్హత సాధించగా.. వన్డే వరల్డ్‌కప్-2023లో అదరగొట్టిన ఆస్ట్రేలియా, టీమిండియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, అఫ్గనిస్తాన్‌లతో పాటు ఇంగ్లండ్ టోర్నీలో అడుగుపెట్టాయి. ఈ క్రమంలో వీటిని రెండు గ్రూపులుగా విభజించగా గ్రూప్-ఎ నుంచి భారత్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, పాకిస్తాన్.. గ్రూప్-బి నుంచి ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, అఫ్గనిస్తాన్, ఇంగ్లండ్ పోటీపడ్డాయి. పాక్, బంగ్లాదేశ్‌లతో పాటు.. అఫ్గనిస్తాన్, ఇంగ్లండ్ గ్రూప్ దశలోనే నిష్క్రమించగా.. భారత్, న్యూజిలాండ్.. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా సెమీ ఫైనల్‌కు చేరుకున్నాయి. దుబాయ్‌లో మార్చి 4న తొలి సెమీస్‌లో భారత్- ఆసీస్.. లాహోర్ మార్చి 5న రెండో సెమీస్‌లో సౌతాఫ్రికా- న్యూజిలాండ్ తలపడేలా షెడ్యూల్ ఖరారైంది.

# ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అతడే: సురేశ్ రైనా జోస్యం

క్రికెట్ వర్గాల్లో ఎక్కడ చూసినా టీమిండియా- ఆస్ట్రేలియా మధ్య సెమీ ఫైనల్ మ్యాచ్ గురించే చర్చ. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 కీలక పోరులో విజయం సాధించే జట్టుపై మాజీ ఆటగాళ్లు తమ అభిప్రాయాలు పంచుకుంటున్నారు. ఈ క్రమంలో మెజారిటీ మంది భారత్‌వైపే మొగ్గుచూపుతున్నారు. ఒకే వేదికపైనే తమ మ్యాచ్‌లన్నీ ఆడటం టీమిండియాకు సానుకూలంగా మారిందని అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్ సురేశ్ రైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. చాంపియన్స్ ట్రోఫీ తొలి సెమీ ఫైనల్లో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు గెలుచుకునే ఆటగాడిపై తన అంచనా తెలియజేశాడు. భారత్- ఆసీస్ మ్యాచ్‌లో టీమిండియా రన్‌మెషీన్ విరాట్ కోహ్లి ఈ అవార్డు గెలుచుకుంటాడని జోస్యం చెప్పాడు.

**ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అతడే**

అదే విధంగా.. ఆస్ట్రేలియాతో సెమీ ఫైనల్లో కెప్టెన్ రోహిత్ శర్మ శతకం బాదితే టీమిండియా గెలుపు నల్లేరు మీద నడకే అవుతుందని సురేశ్ రైనా అభిప్రాయపడ్డాడు. అయితే, ఫీల్డింగ్, క్యాచ్‌ల విషయంలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా మొదటికే మోసం వస్తుందని రోహిత్ సేనను రైనా హెచ్చరించాడు. ఈ మేరకు స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడుతూ.. "ఆసీస్‌తో మ్యాచ్‌లో విరాట్ కోహ్లి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలుస్తాడు. ఇక ఈ ఐసీసీ టోర్నీలో శ్రేయస్ అయ్యర్ ఎంత అద్భుతంగా ఆడుతున్నాడో మనం చూస్తూనే ఉన్నాం. కోహ్లి అయితే వికెట్ల మధ్య పరిగెడుతున్న తీరు అబ్బురపరుస్తోంది. రోహిత్ శర్మ- శుబ్‌మన్ గిల్ శుభారంభం అందిస్తే మనకు తిరుగు ఉండదు. అయితే, కేఎల్ రాహుల్ కూడా బ్యాట్ ఝులిపించాడు. అతడు కూడా ఫామ్‌లోకి వస్తే జట్టుకు మరింత ప్రయోజనకరంగా



ఉంటుంది. రోహిత్ గనుక సెంచరీ చేశాడంటే విజయం మనదే. అయితే, ఫీల్డింగ్‌లో నిర్లక్ష్యం వద్దు. క్యాచ్‌లు మిస్ చేస్తే భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుంది. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి" అని సురేశ్ రైనా టీమిండియాకు సూచనలు ఇచ్చాడు. కాగా ఆస్ట్రేలియాతో ఐసీసీ టోర్నమెంట్లలో 2011 నుంచి టీమిండియాకు పరాభవాలే ఎదురవుతున్నాయి. కీలక మ్యాచ్‌లలో ఆసీస్ చేతిలో ఓడిపోతోంది. అయితే, దుబాయ్‌లో జరిగే ఈ మ్యాచ్‌లో మాత్రం టీమిండియా ఫేవరెట్‌గా కనిపిస్తోంది. ఇక దుబాయ్ వేదికగా మంగళవారం నాటి మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆసీస్ తొలుత బ్యాటింగ్ ఎంచుకోగా.. టీమిండియా ఫీల్డింగ్ చేస్తోంది. ఆసీస్ తుదిజట్టులో రెండు మార్పులు చేయగా.. భారత్ కివీస్‌తో ఆడిన టీమ్‌తోనే బరిలోకి దిగింది.



# మ్యాజికల్ ఎంటర్‌టైనర్‌గా 'టుక్ టుక్'

హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'టుక్ టుక్'. సుప్రీత్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని . చిత్రవాహిని మరియు ఆర్ వై జి సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్ సి కృష్ణలు నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు మేకర్స్. మంగళవారం ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ సందర్భంగా శాన్వీ మేఘన మాట్లాడుతూ " పుష్పక విమానం తరువాత నేను చేసిన ఆటో ఎంటర్‌టైనర్ టుక్ టుక్. టీజర్ అందరికి నచ్చిందని అనుకుంటున్నాను. ఈ సినిమాలో సూపర్ నేచురల్, మ్యాజికల్ పవర్ ఎలిమెంట్స్ ఉన్నాయి. ఈ సినిమాలో ఉన్న చాలా సర్‌ప్రైజెస్ ఎంజాయ్ చేయడానికి అందరూ ఈ సినిమాను థియేటర్‌లో చూడాలి" అన్నారు. రోషన్ మాట్లాడుతూ "టీజర్ అందరికి నచ్చిందని అనుకుంటున్నాను. ముగ్గురు యువకుల ప్రయాణం. వాళ్ల జీవితంలో వచ్చిన మ్యాజికల్ ఎలిమెంట్స్‌ను ఎలా ఫేస్ చేశాడో ఈ సినిమా చూసి తెలుసుకోవాలి. తప్పకుండా ఈ సినిమా అందరి హృదయాలకు హత్తుకుంటుందనే నమ్మకం ఉంది' అన్నారు. కార్తికేయ మాట్లాడుతూ " చాలా ఎంజాయ్ చేస్తూ ఈ సినిమా చేశాం. ఈ సినిమాలో ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ ఉన్నాయి. అందరూ సినిమాను ఎంజాయ్ చేస్తారు. మంచి కిక్ ఇస్తుంది' అన్నారు. దర్శకుడు సుప్రీత్ కృష్ణ మాట్లాడుతూ " థియేటర్‌లో ఎక్స్‌పీరియన్స్ చేయాల్సిన సినిమా ఇది. ఇదొక డిఫరెంట్ కాన్సెప్ట్. త్వరలో ఈ సినిమా గురించి ఓ బిగ్గెస్ట్ సర్‌ప్రైజ్ రాబోతుంది. అది చూసి అందరూ షాక్ అవుతారు. ఈ సినిమాను అందరూ ఆదరిస్తారని కోరుకుంటున్నాను. నిహాల్ కోదాటి మాట్లాడుతూ " ఈ సినిమా చాలా అందంగా డిజైన్ చేశాం. ఫస్ట్ హాఫ్ ముగ్గురు యువకుల ఎంటర్‌టైన్ ఉంటే సెకండాఫ్‌లో బ్యూటిఫుల్ లవ్‌స్టోరీ ఉంటుంది. సాధారణంగా పెద్ద సినిమాల్లో ఫాంటసీ అంశాలు ఉంటాయి. ఈ సినిమాలో ఫాంటసీ, లవ్, ఎంటర్‌టైన్‌మెంట్ ఉన్నాయి. మార్చి 21న అందరూ థియేటర్‌లో ఎంటర్‌టైన్ అవ్వొచ్చు. టైమ్‌కు, మనీకి వాల్యూ ఇచ్చే సినిమా ఇది' అన్నారు.

# స్పెషల్ ట్రైనింగ్ దేనికో?



పుష్ప-2 సినిమా కోసం అల్లు అర్జున్ అభిమానుల సుదీర్ఘ నిరీక్షణకు గత డిసెంబరులో తెరపడింది. బన్నీ కష్టానికి ఆ సినిమా గొప్ప ఫలితాన్నే అందించింది. ఆ సినిమా థియేట్రికల్ రన్ ముగిసిన దగ్గర్నుంచి బన్నీ కొత్త సినిమా కబురు కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. కానీ ఆచితూచి సినిమాలు చేసే అల్లు హీరో కొత్త సినిమాను ఎంతకీ ప్రకటించడం లేదు. ఎప్పుడో ఓకే అయిందుకున్న త్రివిక్రమ్ సినిమా ఎందుకో ముందుకు కదలడం లేదు. ఈలోపు తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీతో సినిమా తెరపైకి వచ్చింది. కానీ అది కూడా వెంటనే పట్టాలెక్కడం సందేహంగానే కనిపిస్తోంది. బన్నీ ఏమో అసలు ఎవరికీ అందుబాటులో లేకుండా ఏదో ఫారిన్ టూర్ వెళ్లినట్లు వార్తలు వచ్చాయి. తాజా కబురేంటంటే.. సోమవారమే బన్నీ సిటీలోకి అడుగు పెట్టాడట. మరి కొత్త సినిమా గురించి అప్‌డేట్ ఏంటి అని బన్నీ సన్నిహితుడైన బన్నీ వాసును చావా తెలుగు వెర్షన్‌కు సంబంధించిన ప్రెస్ మీట్లో విలేకరులు అడిగితే స్పష్టమైన సమాధానం ఇవ్వలేకపోయాడు. బన్నీ ఒక స్పెషల్ ట్రైనింగ్ కోసం వేరే దేశానికి వెళ్లినట్లు బన్నీ వాసు వెల్లడించడం విశేషం. ఇది పర్సనల్ ట్రైనింగ్ అని చెప్పాడు వాసు. బన్నీ నటనకు సంబంధించి ఎప్పుడూ రీసెర్చ్ చేస్తూనే ఉంటాడని.. కొత్త కొత్త పద్ధతులను అనుసరిస్తుంటాడని.. ఇందులో భాగంగానే ట్రైనింగ్ కోసం ఫారిన్ వెళ్లాడని వాసు తెలిపాడు. మరి ఈ స్పెషల్ ట్రైనింగ్ మతలబు ఏంటో.. అది ఏదైనా పర్టికులర్ సినిమా కోసం తీసుకున్నాడా, లేక జనరల్ ట్రైనింగా అన్నది బన్నీ సన్నిహితులే చెప్పాలి. ఇక బన్నీ కొత్త సినిమా కబురు గురించి వాసు మాట్లాడుతూ.. దాని గురించి బన్నీ టీమే త్వరలో ప్రకటన చేస్తుందని చెప్పాడు. తాను కూడా బన్నీని ఇంకా కలవలేదని.. త్వరలో కలుస్తానని తెలిపాడు.

# ఎవరికీ చెప్పకుండా.. ఒంటరిగా వెళ్లి అబార్షన్ చేయించుకున్నా



నెట్‌ఫ్లిక్స్ నుంచి వచ్చిన సాక్రేడ్ గేమ్స్ వెబ్ సిరీస్‌తో గుర్తింపు తెచ్చుకున్న బాలీవుడ్ నటి కుబ్రా సైత్ తన వ్యక్తిగత జీవితంలో జరిగిన సంచలన విషయం గురించి మీడియాతో తాజాగా పంచుకుంది. తాను అండమాన్ ట్రిప్‌లో ఉన్నప్పుడు ఒక స్నేహితుడితో కలవడం వలన గర్భం దాల్చానని.. దీంతో ఒక్కసారిగా ఏం చేయాలో తోచలేదని అందుకే వెంటనే ఎవరికీ చెప్పకుండా.. ఒంటరిగా వెళ్లి అబార్షన్ చేయించుకున్నాను అంటూ నటి చెప్పుకోచ్చింది. అబార్షన్ చేయించుకోవడానికి వెళ్లినప్పుడు నేను చాలా బలహీనంగా ఉన్నాను. అప్పుడే అర్థం అయ్యింది. దీనిని నేను మోయలేను అని.. ఒకవేళ నేను అబార్షన్ చేయంచుకోపోతే బిడ్డతో జీవిస్తానని చెప్పే ధైర్యం కూడా నాకు లేదనిపించింది. అందుకే ఎవరికీ చెప్పకుండా ఒంటరిగా వెళ్లి అబార్షన్ చేయించుకున్నా. అబార్షన్ అనంతరం నేను చాలా రీలిఫ్ అయ్యాను. ఏదో బరువు దిగినట్లు అనిపించింది. అయితే అబార్షన్ తర్వాత ఈ విషయాన్ని చాలా ఏండ్ల వరకు ఎవరితో పంచుకోలేదని తెలిపింది. ఇక ఈ విషయాలన్నింటిన తన బయోగ్రఫీ అయిన ఓపెన్ బుక్: నాట్ క్వైట్ ఎ మెమోయిర్" (2022) అనే పుస్తకంలో ప్రస్తవించింది కుబ్రా సైత్ సినిమా విషయాలకు వస్తే.. సాక్రేడ్ గేమ్స్ తర్వాత మళ్లీ కనిపించలేదు ఈ నటి. అయితే తాజాగా బాలీవుడ్ నుంచి వస్తున్న రామాయణ్‌లో ఈ భామ రావణుడి చెల్లి శూర్పణఖ పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా దీనిపై చిత్రబృందం ప్రకటించాల్సి ఉంది.

# సరికొత్తగా 'లవ్ స్టోరీ బిగిన్స్'



'చిన్నప్పటి నుంచి సినిమాలే లోకంగా పెరిగా. అవే నా జీవితంగా ఫిక్సయ్యా. నా జీవితంలో జరిగిన యదార్ధ సంఘటనల ఆధారంగా బోలెడు వినోదానికి రవ్వంత సందేశాన్ని జోడించి 'లవ్ స్టోరీ బిగిన్స్' పేరుతో రూపొందిస్తున్నాం. ఇది ప్రేమ కథా చిత్రాల్లో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తుంది. ఈ ఏడాదిలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది' అని కథానాయకుడు, నిర్మాత, దర్శకుడు మిథున్ చక్రవర్తి అన్నారు. వర్మ ఫిల్మ్ ఫ్యాక్టరీ పతాకంపై మిథున్ సరసన వర్ష-శ్వేత నటిస్తున్నారు. వీరిపై చిత్రీకరించిన 'వస్తావా' అనే గీతాన్ని హైదరాబాద్‌లో ఆవిష్కంచారు. అమర్‌గీత సంగీత సారధ్యంలో శివమణి రాసిన ఈ పాటను, భవదాయిని నాగరాజ్, విద్యుత్ శ్రీనివాస్, థామస్ చిరమేల్ అలెగ్జాండర్ ఆలపించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మిథున్‌చక్రవర్తి మాట్లాడారు.

# గృహిణి నుంచి సీఎంగా ఎదిగిన మహిళ.. ఆసక్తికరంగా టీజర్!

ఓటీటీలో విశేష ప్రేక్షకాదారణ సొంతం చేసుకున్న వెబ్ సిరీస్ 'మహారాణి' బాలీవుడ్ కథానాయిక హ్యూమా ఖురేషీ టైటిల్ పాత్రలో నటించిన ఈ సిరీస్ ఇప్పటికే మూడు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు వచ్చి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇప్పుడిందులో 'మహారాణి 4' రాబోతుంది. పునీత్ ప్రకాశ్ ఈ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా 'మహారాణి' సీజన్ 4కు సంబంధించిన టీజర్‌ను విడుదల చేశారు. చదువు రాని ఓ గృహిణి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగిన రాణి భారతి (హ్యూమా ఖురేషి) జీవిత ప్రయాణాన్ని తెలియజేసే సిరీస్ ఇది. ఈ వ్యవస్థలో ఆమెకు ఎదురైన సవాళ్లు, అధికారంలో ఉన్న ఇబ్బందులు, కుట్రలు, రాజకీయ వైరుధ్యాలు ఇందులో మనం చూడొచ్చు. ప్రేక్షకాదరణ పొందిన గత మూడు సీజన్స్ తరహాలోనే నాలుగో సీజన్ కూడా మరింత గ్రిప్పింగ్ ప్రేక్షకులను మెప్పించనుంది. టీజర్‌ను గమనిస్తే ఎంతో ఆసక్తికరంగా ఉంది. ఎలాంటి భయం లేకుండా ఉండే ముఖ్యమంత్రి రాణి భారతిగా హ్యూమా ఖురేషి తన రాష్ట్ర ప్రజలను కాపాడుకోవటానికి ఎంత దూరమైనా వెళ్లే పవర్‌ఫుల్ పాత్రలో అలరించబోతున్నారు. టీజర్ చాలా గ్రిప్పింగ్‌గా ఉంటూ రానున్న సీజన్ 4పై అంచనాలను మరింతగా పెంచుతోంది. త్వరలోనే ప్రముఖ ఓటీటీ సోనీ లివ్ ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది.




Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com